e-mail: irspublications123@gmail.com
http://www.suryavastavam.in

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

సోమవారం | 24 జూన్ 2024 | తిరుపతి

సంపుటి 1 | సంచిక 20
పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Tirupati, Guntur, Nellore, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

### మంచిమాట




పిడికిలి బిగించి కరచాలనం చేయాలనుకోవడం అవివేకమే అవుతుంది - ఇందిరాగాంధీ

# దేశంలో విద్యావ్యవస్థ నాశనం అయ్యింది: కాంగ్రెస్



న్యూఢిల్లీ జూన్ 23 (సూర్య వాస్తవం) : నీట్ యూజీ, యూజీసీ నెట్ ప్రశ్నపత్రాల లీకేజీతో ముసురుకున్న వివాదాల నేపథ్యంలో ఆదివారం జరగాల్సిన నీట్ పీజీ ప్రవేశ పరీక్షను కేంద్ర ప్రభుత్వం వాయిదా వేసింది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికిర్జున ఖర్గే కేంద్రంపై విమర్శలు గుప్పించారు. సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "నీట్‌లో జరిగిన అక్రమాలకు అధికారులను మార్చడం విద్యా వ్యవస్థలోని సమస్యకు పరిష్కారం కాదు. ఎన్‌టీఏ స్వయం ప్రతిపత్తి గల సంస్థ. కానీ.. ప్రస్తుతం అది భాజపా, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు అనుగుణంగా వ్యవహరిస్తోంది. విద్యార్థులకు న్యాయం జరిగేలా చూసే బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలి. ఇప్పుడు నీట్ పరీక్ష వాయిదా పడింది. ఈ పది రోజుల్లో దాదాపు 4 పరీక్షలను వాయిదా వేయడమో, రద్దు చేయడమో చేశారు. పేపర్ లీకేజీలు, అవినీతి, అవకతవకలు మన విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నాయి. దీని వల్ల నీట్ అభ్యర్థుల భవిష్యత్తు చిన్నాభిన్నం అవుతోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ హయాంలో దేశంలో విద్యావ్యవస్థ ధ్వంసమైందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. భాజపా పాలనలో విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టకుండా ప్రభుత్వంపై పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అసహనం వ్యక్తం చేశారు. పేపర్ లీక్ రాకెట్, విద్యాశాఖలో జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నిస్సహాయంగా ఉందన్నారు. అసమర్థ మోదీ 2లో

# రోడ్డు ప్రమాదాలరహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశను తీర్చిదిద్దుతాం

**– రాష్ట్ర రవాణా, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి**



అమరావతి, జూన్ 23 (సూర్య వాస్తవం) : రోడ్డు ప్రమాదాలరహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దుతామని రాష్ట్ర రవాణా, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. అందుకు తగ్గట్టుగా రాష్ట్రంలో రహదారుల స్థితిగతులను మెరుగు పర్చడంతో పాటు ఆర్టీసి డ్రైవర్లకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. ఆదివారం ఉదయం 11.00 గంటల సమయంలో అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాల్గో బ్లాక్ లో రాష్ట్ర రవాణా, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రకాశం జిల్లా దర్శి లో రూ.18.51 కోట్ల అంచనా వ్యయంతో డ్రైవింగ్ శిక్షణ మరియు రీసెర్చ్ సంస్థను ఏర్పాటు చేసే ఫైలుపై తొలి సంతకం చేశారు. అనంతరం పబ్లిసిటీ సెల్‌లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారి ప్రమాదాల నివారణకు అత్యంత ప్రాధాన్యత నిస్తామని, ప్రభుత్వం మరియు ఆర్టీసి పరంగా అందుకు అవసరమైన అన్ని చర్యలను త్వరలోనే చేపడతామన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాన్ని, దు:ఖాన్ని తాను 11 ఏళ్ల వయస్సులోనే స్వయంగా అనుభవించానని, రోడ్డు ప్రమాదంలో తన తండ్రిని కోల్పోవడం జరిగిందనే ఆవేదనను ఆయన వ్యక్తం చేశారు. అటువంటి నష్టం, దు:ఖం మరెవ్వరికీ కలుగకుండా ఉండేందుకై అవసరమైన అన్ని చర్యలను త్వరలో తాను చేపడతానని తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో రహదారుల స్థితిగతులు అస్తవ్యస్తంగా మారాయని, రోడ్ల స్థితిగతులను మెరుగుపర్చే అంశంపై త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని మహిళలు అందరికీ ఏపీఎస్ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని త్వరలోనే కల్పిస్తామన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అమలు చేస్తున్న మహిళల ఉచిత ప్రయాణ సౌకర్యం పథకంలో ఎదురయ్యే 2లో

## నేటి నుండి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం...



న్యూఢిల్లీ జూన్ 23 (సూర్య వాస్తవం) : నేటి నుండి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్నాయి. జులై 3 వరకు ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. తొలిరోజు 280 మంది లోక్ సభ ఎంపీలతో ప్రమాణస్వీకారం. ప్రొటెం స్పీకర్‌గా మోహతాజ్.. రెండవ రోజు మిగిలిన 264 మంది ఎంపీలు ప్రమాణస్వీకారం చేస్తారు.

## ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన సీఎం కేజ్రీవాల్ 2లో



## 'డియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్ వయనాడ్'.. రాహుల్ భావోద్వేగ లేఖ 2లో



## జులై ఒకటో తేదీన ఇంటి వద్దకే సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ

–రాష్ట్ర బిసి, ఇడబ్ల్యుఎస్, చేనేత జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత 2లో




## వైసీపీ పాలనలో తనకు ఎదురైన భయానక అనుభవాలను వెల్లడించిన ఉద్యోగ సంఘం నేత సూర్యనారాయణ



అమరావతి, జూన్ 23 (సూర్య వాస్తవం) : గత వైసీపీ ప్రభుత్వంలో తనకు ఎదురైన భయానక అనుభవాలను ఏపీ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల జేఏసీ చైర్మన్ కేఆర్ సూర్యనారాయణ ఇవాళ మీడియా ముందుకు వచ్చి వివరించారు. ఏ కేసు పెట్టారో కూడా తెలియజేయకుండా విచారణ పేరిట తనను, తన కుటుంబాన్ని వేధించారని ఆరోపించారు. పోలీసులు తన భార్య మెడలోని నల్లపూసల గొలుసు తీసేయించి హేయంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తన ఇంటి చుట్టూ వందల సంఖ్యలో పోలీసులను మోహరించేవారని, హైదరాబాదులోని తమ చుట్టాల ఇంటికి వెళ్లి వాళ్లను కూడా బెంబేలెత్తించేవాళ్లని వివరించారు. రాత్రి సమయాల్లో కూడా పోలీసులు తన ఇంటి చుట్టూనే ఉండేవారని... తన కుటుంబాన్ని వేధించిన పోలీస్ ఆఫీసర్లు రావి సురేశ్ రెడ్డి, భాస్కరరావులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా, ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబును కలిస్తే ఆ దేవుడు కూడా నిన్ను కాపాడలేడు అంటూ తనకు బెదిరింపులు వచ్చాయని సూర్యనారాయణ ఆరోపించారు. తన ఫోన్ ను కూడా ట్యాప్ చేశారని, పోలీసులు తన వాహన డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని చిత్రహింసలు పెట్టారని వెల్లడించారు. సూర్యనారాయణ దొరికితే చంపేయాలని సజ్జల పోలీసులకు ఆదేశాలు జారీ చేశారని, "సూర్యనారాయణ దొరికాడా?" అంటూ సజ్జల పోలీసులకు ఫోన్ చేయడం తన డ్రైవర్ విన్నాడని సూర్యనారాయణ స్పష్టం చేశారు. అందుకే, జ్యుడిషియల్ ప్రివ్యూ కమిషన్ ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. తనలాగా గత ప్రభుత్వంలో ఇబ్బందులు పడిన వారికి న్యాయం చేయాలని సూర్యనారాయణ విజ్ఞప్తి చేశారు. దీనిపై రేపు (జూన్ 24) జరిగే ఏపీ క్యాబినెట్ తొలి సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## హైదరాబాదులో చాలా ప్రాంతాలను ముంచెత్తిన భారీ వర్షం



హైదరాబాదు జూన్ 23 (సూర్య వాస్తవం) : హైదరాబాదులోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మియాపూర్, కొండాపూర్, చందానగర్, గచ్చిబౌలి, సరూర్ నగర్, లింగంపల్లి, మలక్ పేట్, మాదాపూర్, చాదర్ ఘాట్, సైదాబాద్, చంపాపేట్, రాయదుర్గం, జూబ్లీహిల్స్, బోరబండ, ఎస్సార్ నగర్, యూసఫ్ గూడా, అమీర్ పేట్, పంజాగుట్ట ప్రాంతాలు వర్షంతో తడిసి ముద్దయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరింది. పలు ప్రాంతాల్లో రోడ్లు జలమయం కావడంతో ట్రాఫిక్‌కు ఇబ్బంది ఏర్పడింది. కాగా, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో నేడు కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.



# రామోజీరావు సంస్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలి



విజయవాడ, జూన్ 23 (సూర్య వాస్తవం) : స్వర్గీయ.రామోజీరావు సంస్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించుటకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖా మాత్యులు కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. ఈనెల 27వ తేదీ రాష్ట్ర ప్రభుత్వం స్వర్గీయ. రామోజీరావు సంస్మరణ కార్యక్రమం పెనమలూరు మండలంలో తాడిగడప–ఎనికెపాడు 100 అడుగుల రోడ్డులో చైతన్య మహిళా జూనియర్ కళాశాల ఎదుట గల ఖాళీ స్థలంలో ప్రధాన కార్యక్రమం నిర్వహించుటకు చేయవలసిన ఏర్పాట్లపై మంత్రి వివిధ శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులతో ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు.సి ఆర్‌డిఏ కమిషనర్ కాటంనేని భాస్కర్, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లు డీకే బాలాజీ, ఢిల్లీ రావు, కృష్ణ ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, కృష్ణ జిల్లాలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ స్వర్గీయ రామోజీరావు జీవిత విశేషాలు, పత్రికా రంగానికి చేసిన సేవలపై ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడంతో పాటు షార్ట్ ఫిలిం ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. మంత్రులు,వివిఐపిలకు చైతన్య మహిళా జూనియర్ కళాశాల ఆవరణ, నాన్ విఐపి లకు, సాధారణ ప్రజానీకానికి వి ఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ తాగునీటి సరఫరా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన లైటింగ్ నిరంతర విద్యుత్ సరఫరా పవర్ బ్యాకప్ ఏర్పాటు చేయాలని, ప్రధాన వెన్యూ ప్రదేశంలో డయాస్, బ్యారికేడింగ్ ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేయాలని, ప్రధాన వెన్యూ రహదారులు మరమ్మత్తులు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరు అవ్వనున్న ద్రుష్ట్యా, ఏర్పాట్లు సక్రమంగా చేయాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.

మొదటి పేజీ తరువాయి

## దేశంలో విద్యావ్యవస్థ నాశనం అయ్యింది: కాంగ్రెస్

ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు పెను ప్రమాదమని, దేశ భవిష్యత్తును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్షను తొలుత మార్చి 3న నిర్వహించాల్సి ఉండగా.. ఆ తర్వాత జూలై 7న నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అనంతరం జూన్ 23కి అంటే ఈరోజుకి సవరించారు. అయితే.. కొన్ని గంటల ముందు కేంద్ర ఆరోగ్యశాఖ స్పందిస్తూ పరీక్షను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. దీంతోపాటు జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ) డైరెక్టర్ జనరల్ సుబోధ్ సింగ్‌కు ఉద్వాసన పలికింది. నీట్ యూజీలో అక్రమాలపై సీబీఐ దర్యాప్తునకు కేంద్ర విద్యాశాఖ ఆదేశించింది. ముందు జాగ్రత్త చర్యగా నీట్ పీజీ పరీక్షను వాయిదా వేస్తున్నామని శనివారం కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. అతి త్వరలో పరీక్ష తేదీని ప్రకటిస్తామని తెలిపింది. వాయిదావల్ల విద్యార్థులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పేర్కొంది.

## రోడ్డు ప్రమాదాలరహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతాం

లోటు పాట్లు మన రాష్ట్రంలో తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ సరైన క్రీడాకారులు లేక ఎంతో వెనుబడిపోయి ఉన్నామని, యువతలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. మానసిక ఉల్లాసాన్ని శారీరక దారుఢ్యాన్ని పెంపొందించే క్రీడలు యువతకు ఎంతో అవసరమన్నారు. అటు వంటి క్రీడలను రాష్ట్రవ్యాప్తంగా ప్రోత్సహించే విధంగా మరియు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఏడాదిలో 365 రోజులు క్రీడల నిర్వహణకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో యువజనులను ప్రోత్సహించే విధంగా ఎటు వంటి కార్యక్రమాలను నిర్వహించకుండా యువజన సర్వీసుల శాఖను నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. అటు వంటి పరిస్థితులు పునరావృతం కాకుండా యువతను, నిరుద్యోగులను ప్రోత్సహించే విధంగా పలు కార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ సందర్భంగా విలేఖరులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి సమాధానం చెపుతూ గత ప్రభుత్వం ఏపీఎస్ఆర్టీసిని ప్రభుత్వంలో పూర్తి స్థాయిలో విలీనం చేయకుండా నిర్వీర్యం చేసిందని, నూతన బస్సులను కొనుగోలు చేయకపోవడమే కాకుండా, మరామ్మత్తులకు గురైన బస్సులను కూడా రిపేరు చేయించకుండా వదిలేసిందన్నారు. కోట్లాది రూపాయలు విలుచేసే ఆర్టీసీ ఆస్తులను బిఓటి పద్దతిలో కారు చౌకగా ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేయడం జరిగిందన్నారు. వీటన్నింటిపై విచారణ జరిపి, తగు చర్యలు తీసుకునేందుకు త్వరలో ఒక కమిటీ వేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఆదివారం ఉదయం 11.00 గంటల సమయంలో అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రవాణా, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రిగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. అమరావతి సచివాలయం నాల్గో బ్లాక్ మొదటి అంతస్తులో ఆయనకు కేటాయించిన ఛాంబరులో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఎంతో ఘనంగా రాష్ట్ర మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. మంత్రిగా భాద్యతలు చేపట్టేందుకు సతీసమేతంగా రాష్ట్ర సచివాలయానికి విచ్చేసిన ఆయనకు వేదపండితులు పూర్ణకుంభంతోను అధికారులు పుష్పగుచ్ఛాలతోను ఘనంగా స్వాగతం పలికారు. పండితుల వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా ఆ భగవంతునికి శోడషోపచార పూజలు జరిపిన తదుపరి తమ సీటులో ఆసీనులయ్యారు. రాష్ట్ర రవాణా శాఖ అదనపు కార్యదర్శి నరసింహారెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కేఎస్ బ్రహ్మానందరెడ్డి, జీవి రవి వర్మ, చంద్రశేఖర్, ఏపీఎస్ఆర్టీసీ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై శ్రీనివాస్, క్రీడా శాఖ ట్రైబల్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఎస్ వెంకటరమణ, యువజన సర్వీసెస్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామకృష్ణ, ఎన్సీసీ అసిస్టెంట్ డైరెక్టర్ కేజియా తదితరులతో పాటు పలువురు అధికారులు, అనధికారులు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు.

## ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన సీఎం కేజ్రీవాల్

న్యూఢిల్లీ జూన్ 23 (సూర్య వాస్తవం) : ఢిల్లీ లిక్కర్ స్కాం మనీలాండరింగ్ కేసులో ఇటీవల రౌస్ అవెన్యూ కోర్టు సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు బెయిల్ మంజూరు చేయగా, ఆ బెయిల్ ఉత్తర్వులపై ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా, ఢిల్లీ హైకోర్టు తీర్పుపై సీఎం కేజ్రీవాల్ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని తన పిటిషన్ లో కోరారు. ఈ పిటిషన్ ను అత్యవసర ప్రాతిపదికన రేపు (సోమవారం) విచారణ జరపాలని కేజ్రీవాల్ న్యాయవాదులు సుప్రీంకోర్టు రిజిస్ట్రీని కోరనున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మనీలాండరింగ్ అభియోగాలపై సీఎం అరవింద్ కేజ్రీవాల్ ను ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు మార్చి 21న అరెస్ట్ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో జైలు నుంచి బయటికి వచ్చిన ఆయన... ఎన్నికలు ముగిశాక మళ్లీ జైలుకు వెళ్లారు. ఇటీవల ఢిల్లీల్లోని రౌస్ అవెన్యూ కోర్టు ఆయనకు రూ.1 లక్ష పూచీకత్తుతో బెయిల్ మంజూరు చేయడంతో, కేజ్రీవాల్ జైలు నుంచి బయటికి వస్తారని అందరూ భావించారు. అయితే, ఈడీ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా... కేజ్రీవాల్ బెయిల్ పై ఢిల్లీ హైకోర్టు స్టే విధించడంతో ఆయన విడుదలకు అవాంతరం ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే, కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## ఉద్యోగాలపై కేబినేట్‌లో ఎందుకు చర్చించలేదు

హైదరాబాద్, (సూర్య వాస్తవం) : గ్రూప్స్ అభ్యర్థుల, నిరుద్యోగుల డిమాండ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. గ్రూప్స్ అభ్యర్థులు, నిరుద్యోగులకు క్యాబినెట్ సమావేశంలో న్యాయం చేసేలా నిర్ణయాలు తీసుకుంటుంటారని ఎదురుచూశామని అన్నారు. గ్రూప్ అభ్యర్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు, సమస్యల గురించి ఎలాంటి చర్చ లేకుండా క్యాబినెట్ సమావేశం ముగించారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మరిచారని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు నెలకు రూ.4,000 భృతి ఇస్తామని మాట ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇప్పటికే ఆరు నెలలు దాటిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగాలకు రేవంత్ రెడ్డి నియామక పత్రాలను ఇచ్చారు తప్ప కొత్తగా ఒక్క ఉద్యోగం కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మిమ్మల్ని నమ్మి అధికారంలోకి తీసుకొచ్చిన నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం రోడ్డున పడి అర్తనాదాలు చేయాల్సిన పరిస్థితికి తెచ్చారని చెప్పారు. గ్రూప్ 1, డిఎస్సీ తదితర ఉద్యోగాల కోసం చేపట్టిన నియామక పక్రియ కూడా ఉద్యోగార్థులకు చాలా ఇబ్బంది కరంగా మారిందన్నారు. కనీసం వారు చేస్తున్న విజ్ఞప్తిని వినే పరిస్థితిలో కూడా ప్రభుత్వం లేకపోవడం శోచనీయమన్నారు. మెయిన్స్‌కు 1 : 50 నిష్పత్తిలో కాకుండా, 1 : 100 నిష్పత్తిలో అభ్యర్థులను అనుమతించాలని కోరారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన గ్రూప్ 2 నోటిఫికేషన్‌లో 1:15 గా పేర్కొన్నప్పటికీ, అభ్యర్థుల కోరిక మేరకు 1:100 నిష్పత్తిలో మెయిన్స్‌కి ఎంపిక చేశారని గుర్తుచేశారు. గ్రూప్ 2కు రెండు వేల ఉద్యోగాలు, గ్రూప్ 3కి మూడు వేల ఉద్యోగాలు అదనంగా కలుపుతామని రేవంత్ మాట ఇచ్చారని.. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోటీ పరీక్షల మధ్య కాలవ్యవధి చాలా తక్కువ ఉండడం వల్ల అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

## ‘డియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్ వయనాడ్’.. రాహుల్ భావోద్వేగ లేఖ



న్యూఢిల్లీ జూన్ 23 (సూర్య వాస్తవం) : తాజా సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలి , కేరళలోని వయనాడ్ స్థానాల్లో విజయం సాధించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వయనాడ్ స్థానాన్ని వదులుకోవాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. త్వరలో అక్కడ జరగబోయే ఉపఎన్నికలో ఆయన సోదరి ప్రియాంక గాంధీ బరిలోకి దిగనున్నారు. ఈ నేపథ్యంలో వయనాడ్ ప్రజలను ఉద్దేశిస్తూ భావోద్వేగ లేఖ రాశారు. తన నిర్ణయాన్ని మీడియాకు చెప్పేందుకు చాలా బాధపడినట్టు వెల్లడించారు. తాను విపత్కర పరిస్థితుల్లో ఉన్న సమయంలో.. వయనాడ్ ప్రజల ప్రేమాభిమానాలే కాపాడాయని అన్నారు. తనకు ఆశ్రయం కల్పించి, ఓ కుటుంబ సభ్యుడిలా చూసుకున్నారన్నారు. “డియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్ వయనాడ్.. మీరంతా క్షేమంగా ఉన్నారని ఆశిస్తున్నాను. నేను నా నిర్ణయాన్ని మీడియా ఎదుట చెప్పేటప్పుడు నా కళ్లల్లో బాధను మీరంతా చూసే ఉంటారు. నేను ఎందుకు బాధపడ్డానో తెలుసా? మీ మద్దతు కోరుతూ ఐదేళ్ల క్రితం మిమ్మల్ని కలిశాను. అప్పటికి నేను మీకు పెద్దగా పరిచయం లేకపోయినా.. అందరూ నన్ను నమ్మి గెలిపించారు. అవధుల్లేని ప్రేమాభిమానాలు కురిపించారు. మీరు ఏ వర్గానికి చెందిన వారైనా, ఏ రాజకీయ పార్టీకి మద్దతిచ్చినా, రోజు రోజుకీ నాపై వేధింపులు ఎక్కువైనప్పుడు అండగా నిలిచారు. మీ అనిర్వచనీయమైన ప్రేమే నన్ను రక్షించింది. వరదల సమయంలో ఎదురైన పరిస్థితులను ఎప్పటికీ మర్చిపోలేను. ఒక్కో కుటుంబం తమ జీవితాలను కోల్పోయినా, యావదాస్తులు గంగలో కొట్టుకుపోయినా మీలో ఒక్కరు కూడా హుందాతనాన్ని కోల్పోలేదు. మళ్లీ నన్ను గెలిపించారు. మీ అంతులేని ప్రేమను ఎప్పటికీ గుర్తుంచుకుంటా. వేలాది మంది ప్రజల ఎదుట నా ప్రసంగాలను అనువాదం చేసిన ధైర్యసాహసాలు కలిగిన ధీర యువతుల విశ్వాసాన్ని ఎలా మర్చిపోగలను? పార్లమెంట్‌లో మీ తరపును గొంతు వినిపించడం నిజంగా ఎంతో సంతోషాన్ని, గౌరవాన్ని ఇచ్చింది. ఎంతో బాధగా ఉన్నా, వెళ్లక తప్పడం లేదు. మీ అందరి తరపున పోరాడేందుకు నా సోదరి ప్రియాంక గాంధీ ఉన్నారు. మీరు ఆమెకు అవకాశం ఇస్తే.. మీ ఎంపీగా అద్భుతంగా పని చేస్తారన్న నమ్మకం నాకుంది. రాయ్‌బరేలీలోనూ ఇక్కడిలాగే ఆదరాభిమానాలు చూపించే ప్రజలున్నారు.మీకూ, రాయబరేలి ప్రజలకు ఒకే మాట ఇస్తున్నా.. దేశంలో వ్యాప్తి చెందుతున్న విద్వేషం, హింసపై పోరాడి వాటిని ఓడిస్తా. అత్యవసర సమయంలో మీరు చూపించిన ప్రేమాభిమానాలకు ఎలా కృతజ్ఞతలు చెప్పాలో తెలియడం లేదు. మీరంతా నా కుటుంబ సభ్యులే. మీ అందరికీ ఎప్పుడూ అండగా ఉంటా.. ధన్యవాదాలు” అంటూ లేఖ ముగించారు.

## నేడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలవనున్న టాలీవుడ్ నిర్మాతలు



విజయవాడ జూన్ 23 (సూర్య వాస్తవం) : టాలీవుడ్ సినీ నిర్మాతలు నేడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలవనున్నారు. సోమవారం మధ్యాహ్నం విజయవాడలో ఈ భేటీ జరగనుంది. నిర్మాతలు అశ్వనీదత్, ఎస్.రాధాకృష్ణ (చినబా బు), యెర్నేని నవీన్, రవిశంకర్, డీవీవీ దానయ్య, భోగవల్లి ప్రసాద్, విశ్వప్రసాద్, నాగవంశీలతో పాటు తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు, కార్యదర్శి దామోదర్ ప్రసాద్ తదితరులు విజయవాడ క్యాంపు ఆఫీసులో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలవనున్నారు. చిత్ర పరిశ్రమ సమస్యలను సినీ నిర్మాతలు పవన్ కల్యాణ్ కు వివరించనున్నారు. సినిమా టికెట్ల ధర పెంపు వెసులుబాటుపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. థియేటర్ల సమస్యలను కూడా నిర్మాతలు పవన్ దృష్టికి తీసుకెళ్లనున్నారు.

## చిత్రపురి కాలనీలో వీధికుక్కల దాడి ప్రాణాలతో బయటపడ్డ మహిళ

హైదరాబాద్ (సూర్య వాస్తవం) : నగరంలో మరోమారు వీధికుక్కలు దాడికి దిగాయి. వీధి కుక్కల గుంపు నడుచుకుంటూ వెళ్తోన్న ఓ మహిళపై దాడికి దిగిన ఘటన స్థానికులను భయాందోళనకు గురి చేసింది. వాటి దాడి నుంచి ఆ మహిళ అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడింది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిత్రపురి కాలనీలో ఈ ఘటన జరిగింది. చిత్రపురి కాలనీలో నడుచుకుంటూ వెళ్తోన్న మహిళపై వీధికుక్కలు దాడికి యత్నించాయి. చుట్టుముట్టిన వీధి శునకాల బారి నుంచి తప్పించుకునేందుకు ఆ మహిళ గట్టిగా కేకలు వేసింది. వాటి నుంచి తప్పించుకునే క్రమంలో కిందపడిపోయినా.. కుక్కలను అదిలించే ప్రయత్నం చేసింది. ఇంతలో ఓ ద్విచక్రవాహనదారుడు, కారు రావడంతో కుక్కలు అక్కడి నుంచి వెళ్లిపోయాయి. ఈ దృశ్యాలన్నీ సమీపంలోని సీసీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయి. బాధిత మహిళ భర్త ఈ దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసి.. ఊర కుక్కలకు ఇంటి బయట అన్నం పెట్టొద్దని విజ్ఞప్తి చేశారు. ‘ఇంటి ముందు కుక్కలకు అన్నం పెడితే నా భార్యకు ఎదురైన పరిస్థితే మీకు కూడా రావొచ్చు‘ అంటూ పోస్టు చేసిన వీడియో వైరల్‌గా మారింది.

## జులై ఒకటో తేదీన ఇంటి వద్దకే సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ

### -రాష్ట్ర బిసి, ఇడబ్ల్యుఎస్,చేనేత జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత



అనంతపురం క్రైం (సూర్య వాస్తవం) : జులై ఒకటో తేదీన ఇంటి వద్దకే సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని రాష్ట్ర బిసి,ఇడబ్ల్యుఎస్,చేనేత జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా పెనుగొండ నియోజకవర్గానికి వచ్చిన సవితమ్మకు ప్రజలు ఘన స్వాగతం పలికారు ఆదివారం బెంగళూరు విమానాశ్రయం నుండి వయా సోమందేపల్లి, పెనుగొండ పట్టణము వరకు ప్రజలు మంత్రివర్యులకుఆడుగడు గునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. 6 గంటల పాటు ర్యాలీ కొనసాగింది. పెనుగొండ పట్టణం సమీపంలో వైశాలి అతిథిగృహమునందు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు మాట్లాడుతూఎన్డీఏ కూటమి వలన రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంటుందిరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ అభివృద్ధిపై నిరంతరం కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు. తెదేపా అధికారంతో చేనేతకు పూర్వ వైభవం తీసుకురావడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. కేంద్రంలో. రాష్ట్రంలో ఎన్డీఏతో భాగ స్వామ్య ప్రభుత్వాలు ఉండటంతో సీఎం చంద్రబాబు ఇందుకు కృషి చేస్తే చేనేత బతుకుల్లో అభివృద్ధి వెలుగులు విరజిల్లుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. గతంలో తెదేపా అమలు. చేసిన సంక్షేమ, రాయితీ, అభివృద్ధి పథకాలు పారదర్శకంగా అమలు చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నాకు ఇచ్చిన బీసీ సంక్షేమం, చేనేత జౌళిశాఖ మంత్రి పదవులు ఇచ్చారని . అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలను అందజేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ నియోజకవర్గంలో ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేస్తానని తెలిపారు. ఇంతటి ప్రజాధరణ ఇచ్చిన ప్రజలకు నేను రుణపడి ఉంటాను అని తెలిపారు త్వరలో బిసి కమీషన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని బీసీ స్టడీ సర్కిళ్లలో వెనకబడిన తరగతుల విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ అందించే దస్త్రంపై తొలి సంతకం చేయడం జరిగిందని ఎన్టీఆర్ విదేశీ విద్య పథకం కొనసాగింపు పథకాలపై మొదటి,ద్వితీయ సంతకాలు చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ఫైల్ పై తొలి సంతకం చేశారని,ఆయన అడుగుజాడల్లో వెనకబడిన తరగతుల్లోని నిరుద్యోగులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ ఫైల్ పై తొలి సంతకం చేశానన్నారు. అదే విధంగా 2014-19లో 2173 మందికి విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పించిన ఎన్టీఆర్ విదేశీ విద్య పథకాన్ని కొనసాగించ నున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు. వెనకబడిన తరగతుల సంక్షేమం కోసం త్వరలోనే బీసీ కమిషన్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.2014-19 లో ఉమ్మడి 13 జిల్లాలకు మంజూరు చేసిన బీసీ భవన్ ల నిర్మాణాలను సైతం పూర్తి చేస్తామన్నారు.ఈ ప్రభుత్వంలో చేనేత కళాకారులు,హస్త కళాకారులకు తగిన సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారురాష్ట్రంలో తనకు బీసీ సంక్షేమ శాఖకు మంత్రిగా పని చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. జూలై ఒకటో తేదీ నుంచి ఏడు వేల రూపాయలు సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ కార్యక్రమం, ఉమ్మడి జిల్లాలో డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## బిజెపిలో అధ్యక్షపదవిపై పోటాపోటీ :రఘునందన్



హైదరాబాద్, (సూర్య వాస్తవం) : బీజేపీ రాష్ట్ర కొత్త అధ్యక్షుడి నియామకంపై బిజెపిలో కలకలం రేగుతోంది. ఓ వైపు ఢిల్లీలో కొందరు పైరవీలు చేస్తుండగా, తాజాగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వీడియో కలకలం రేపింది. ఈ క్రమంలో అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. ’పార్టీ అధిష్ఠానం ఆదేశాలను తప్పకుండా పాటిస్తాను. కండువా కప్పుకున్న రోజు నుంచే నేను పార్టీ కార్యకర్తను. కొత్తగా వచ్చిన నేతలకు పదవి రాదు అనేది ఏమి లేదు. హిమంత బిశ్వశర్మకు సీఎం పదవే వచ్చింది. క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తాను. ప్రజాస్వామ్యంలో ఎవరైనా అభిప్రాయాలు చెప్పవచ్చని అన్నారు ఈ క్రమంలోనే రాజాసింగ్ తన అభిప్రాయం చెప్పారు’ అని అన్నారు.తెలంగాణ రాజకీయాలపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో గొర్రెల స్కాం, ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ అయిన అధికారులు అంతా కేసీఆర్ పేరే చెబుతున్నారని అన్నారు. అన్ని వేళ్లు కేసీఆర్‌వైపే చూపిస్తున్నాయని చెప్పారు. త్వరలోనే కేసీఆర్ ఇంటికి ఈడీ రాక తప్పదని అన్నారు. ఇదిలావుంటే రాష్ట్ర బీజేపీలో గ్రూపుల లొల్లి కొనసాగుతోంది. రాష్ట్ర అధ్యక్ష పదవికోసం పలువురు లీడర్లు తమ వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఢిల్లీ వెళ్లి అగ్రనేతలను కలిసి ఆశీస్సులు పొందుతున్నారు. మరికొందరు ఆర్ఎస్ఎస్ ద్వారా ప్రయత్నాలను ప్రారంభించారు. ఈ తరుణంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన కామెంట్లు సంచలనం రేకెత్తించాయి. ఆయన విడుదల చేసిన వీడియో హాట్ టాపిక్ గా మారింది. పరోక్షంగా ఎవరికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వొద్దో ఈ వీడియోలో చెప్పేశారు. గత కాలంగా బీజేపీ స్టేట్ చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో రాజాసింగ్ కు గ్యాప్ కొనసాగుతున్న విషయం తెలిసిందే.

## ఏపీ వ్యాప్తంగా వైసీపీ ఆఫీసులకు నోటీసులు

విజయవాడ, (సూర్య వాస్తవం) : స్థలం కేటాయించకపోయినా తాడేపల్లిలో వైసీపీ కట్టేస్తున్న కార్యాలయాన్ని సీఆర్డీఏ అధికారులు కూల్చివేశారు. ఆ తర్వాత పలు జిల్లాల్లో నిర్మించిన వైసీపీ ఆఫీసులకు కూడా అనుమతులు లేవన్న విషయం వెలుగులోకి వచ్చింది. విశాఖలో అత్యంత అధునాతన హంగులతో నిర్మించిన పార్టీ కార్యాలయానికి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని తేలడంతో మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చారు. అయితే ఒక్క విశాఖ ఆఫీసు మాత్రమే కాదు.. పలు జిల్లాల్లో నిర్మించిన ఆఫీసులకు ఎలాంటి అనుమతులు తీసుకోలేదని తెలుస్తోంది. అనకాపల్లిలో నిర్మించిన కార్యాలయానికీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అనకాపల్లి వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి జీవీఎంసీ నోటీసులు ఇచ్చింది. అనకాపల్లి మండలం రాజుపాలెం గ్రామంలో కార్యాలయం నిర్మించారు. అక్రమ కట్టడమని పేర్కొంటూ నోటీసులు ఇచ్చారు. ఏడాది క్రితం ప్లాన్ అప్రూవల్ కోసం దరఖాస్తు చేశామని ఇంకా పెండింగ్ లో ఉందని వైసీపీ నేతలు చెబుతున్నారు. వారం రోజుల్లో సమాధానం ఇవ్వకుంటే తదుపరి చర్యలు ఉంటాయని నోటీసుల్లో స్పష్టం చేశారు. నెల్లూరుతో పాటు మరికొన్ని జిల్లాల్లో వైసీపీ కార్యాలయాలను నిర్మిస్తున్నారు. వాటన్నింటికీ మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. నెల్లూరు జనార్ధన్ రెడ్డి కాలనీలో నిర్మాణంలో ఉన్న వైఎస్సార్‌సీపీ ఆఫీస్ కు మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ..బిల్డింగ్‌కు అన్ని అనుమతులు తీసుకున్నామని రెండు రోజులు సమయం ఇస్తే చూపిస్తామన్నారు. దీంతో నోటీసులు జారీ చేశారు. తాము అన్ని పర్మిషన్లు తీసుకున్నామని అధికారులకు అందచేస్తామని వైసీపీ నేతలంటున్నారు. వైసీపీ ఆఫీసులు కడుతున్న భూములన్నీ ప్రభుత్వానికి చెందినవే. ఖరీదైన స్థలాలను, కాపు కార్పొరేషన్, మత్స్యకారులు, ఆర్టీసీకి చెందిన స్థలాలను ఏడాదికి ఎకరానికి వెయ్యికి లీజుకు కేటాయింప చేసుకున్నారన్న విమర్శలు ఉన్నాయి. కృష్ణాజిల్లా మచిలీపట్నం పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో వైసీసీ కార్యాలయం నిర్మించారు. ఈ భూమి పోలీసు శాఖది. పోలీసు శాఖపై ఒత్తిడి తెచ్చి.. పురపాలక సంఘం పాలక మండలి అనుమతితో ఈ నిర్మాణం చేపట్టారు. ఈ భూమిపై నిజానికి పురపాలక సంఘానికి అధికారం లేదు. పైగా 99 తొమ్మిదేళ్లు లీజుకు ఇస్తూ పురపాలక సంఘం పాలక మండలి ఆమోదం తెలనటం అభ్యంతరకరమని అప్పట్లో టీడీపీ వాదించింది. కానీ అధికార బలంతో ఈ భూమిని వైసీపీ స్వాధీనం చేసుకుంది.

# జగ్గయ్యపేటలో డయేరియా వ్యాధి దుస్థితికి కారణం గత ప్రభుత్వం వల్లనే

## - మంత్రి సత్యకుమార్ యాదవ్





జగ్గయ్యపేట, సూర్యా వాస్తవం : ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మరియు మక్కపేట గ్రామంలో డయేరియాతో బాధపడుతున్న రోగులను పరామర్శించి, హెడ్ వాటర్ వర్క్స్‌ను పరిశీలించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, ఎన్టీఆర్ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు. గత ప్రభుత్వం వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆరోపించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను పక్కదావ పట్టించడంతో గ్రామీణ ప్రాంతాల్లో కనీసం పారిశుద్ధ్య నిర్వహణ చేయకపోవడం వలన ఈ దుస్థితి ఏర్పడినట్లు మండిపడ్డారు. పంచాయతీల లో సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిని గత ప్రభుత్వం తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం లోని ఆయా గ్రామాల్లో సుమారు 55 డయేరియా కేసులు నమోదు అవ్వగా అందులో 25 కేసులు రికవరీ అయినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎటువంటి రోగాలు రాకుండా తగు జాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లు ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ నుంచి జిల్లాల డిఎంహెచ్వోలు దాకా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉన్నట్లు ప్రజలు కూడా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు కాల్చి చల్లార్చిన నీటిని త్రాగాలని ఆహార నియమాలు పాటించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా కాలువలు శుభ్రం చేయాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్రం మొత్తం మీద ఆయా గ్రామీణ ప్రాంతాల్లో 30 వేలకు పైగా నీటి పరీక్షలు నిర్వహిస్తే 217 ప్రాంతాల్లో నీరు కలుషితమైనట్లుగా తమకు రిపోర్ట్ అందినట్లు పేర్కొన్నారు. ప్రతి బుధవారం ఆరోగ్య శాఖ నుంచి నీటి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కలుషితం పైపులైన్లు మురుగునీటిలో కలవడం వల్ల వచ్చినట్లు సమీక్ష సమావేశంలో తెలిసిందని చెప్పారు. దీనిపై శాశ్వత పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవడం, ఈ ప్రజా ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎన్డీఏ కూటమీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుధ్యం, డ్రెయినేజీలు, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిపెట్టండి

- వివిధ శాఖల అధికారులకు ఆదేశం
- సమన్వయంతో డయేరియాను అదుపుచేద్దాం
- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ , సూర్యా వాస్తవం: జిల్లాలో డయేరియా కేసులు విజృంభిస్తుండటంతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ అప్రమత్తంగా ఉండాలని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశించారు.వార్డులవారీగా ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు ఇంటింటి సర్వే చేసి పరిస్థితిని పరిశీలించాలన్నారు. తాగునీటి వనరులను బ్లీచింగ్ చేయటంతో పాటు గ్రామాల్లో పారిశుధ్య పనులను నిర్వహించాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి, అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం ద్వారా డయేరియాను సమర్థవంతంగా అడ్డుకోవచ్చన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల శుభ్రతపై ప్రజలకు, చిన్నారులకు అవగాహన కల్పించాలనిసూచించారు. ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రం చేయించడం, తాగునీటి పరీక్షలు చేయించడం ద్వారా తాగునీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంపీ డీవోలు, మున్సిపల్ కమిషనర్లు పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలన్నారు. వర్షపునీరు నిలవకుండా చూడాలని, డ్రెయినేజీ వ్యవస్థలు మెరుగుపరచాలని ఆదేశించారు. కలుషితఆహారం ముప్పుపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. డయేరియా కేసులు నమోదైతే వారికి సరైన వైద్యం అందించాలని ఆదేశించారు.

# దుర్గమ్మ ఆగ్రహంతో వైసీపీకి అధికారం దూరం

## -రాష్ట్రంలో రాక్షసుడి రాక్షస పాలన పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది : ఎమ్మెల్యే



నందిగామ, సూర్యా వాస్తవం: గత ఐదేళ్ళలో పేరుకు ప్రజాపాలన.. కానీ చేసింది మాత్రం ప్రజల సొమ్మును దోచుకోవడం.. అని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఆదివారం నందిగామ పట్టణం 16వ వార్డులో శ్రీ కనకదుర్గమ్మ తల్లి బోనాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, వైసీపీ పార్టీ అవసరాల కోసం



ప్రభుత్వ భూములను చవకగా కొట్టేసి.. నిబంధనలు పాటించకుండా పార్టీ కార్యాలయాలను నిర్మాణం చేయడం.. ఇది గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజాపాలన మాటున జరిగిందని మండిపడ్డారు. దుర్గమ్మ ఆగ్రహంతో వైసీపీకి అధికారం దూరమై, రాష్ట్రంలో రాక్షసుడి రాక్షస పాలన పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, పట్టణ పార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓటింగ్ శాతం పెరగడానికి కలెక్టర్ ముందు చూపే కారణం



ఏలూరు సూర్యా వాస్తవం: ఏలూరు జిల్లాలో గతంలో లేని విధంగా ఓటింగ్ శాతం పెరగడానికి కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ముందు చూపే కారణంగా చెప్పవచ్చు,ముఖ్యంగా యువ ఓటర్లకు ఓటు హక్కు కల్పించడంతోపాటు, వారు ఓటు వేసుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడం వారిపై ప్రత్యేకంగా దృష్టి సారించి కేంద్రాలకు వచ్చే విధంగా ఆయన తీసుకున్న చర్యలే నేడు యువతరం పోలింగ్ కేంద్రాలకు పరుగు పెట్టేందుకు దోహద పడింది.కొత్తగా ఓటు హక్కు కోసం యువతను ఆకర్షించేందుకు జిల్లా వ్యాప్తంగా అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.ఇదే సమయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కూడా జిల్లాలోనే అత్యధికంగా నమోదయింది.ఇందుకోసం ముందస్తుగానే ఆయన ప్రణాళిక బద్ధంగా ఉద్యోగులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు కలిగే ఇచ్చే విధంగా ఆయన చర్యలు చేపట్టారు.ఇదే సమయంలో జిల్లాలో హోమ్ ఓటింగ్ పెంచేందుకు ఆయన ముందస్తు ప్రణాళికలతో కిందిస్థాయి యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ వచ్చారు.ఈ క్రమంలోనే జిల్లా వ్యాప్తంగా హోం ఓటింగ్ కు అనుహ్యా స్పందన లభించింది.దీంతోపాటు సాధారణ ఓటింగ్ కూడా 84.9 శాతం పైగా పెరగడానికి గడిచిన ఏడాదిగా ఆయన చేస్తున్న కృషి కి నిదర్శనం.

# మత్స్యకారులతో మంత్రి అనిత భేటీ



తాడేపల్లి సూర్యా వాస్తవం: ఆంధ్రప్రదేశ్ సచివాలయం వద్ద హోం మంత్రి వంగలపూడి అనిత కాన్వాయ్ కి బాపట్ల జిల్లా మత్సకారులు అడ్డుగా వచ్చారు. వెంటనే కాన్వాయ్ అపి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు హోం మినిస్టర్ అనిత. వైసీపీ పాలనలో తమపై అక్రమ కేసులు పెట్టి తీవ్ర ఇబ్బందులు పెట్టారని.. జైళ్లు, కోర్టుల వెంబడి తిప్పారంటూ మత్సకారులు అనిత వద్ద కన్నీటి పర్యాంతం అయ్యారు. వేటపాలెం మండలం రామాపురం గ్రామంలో రెండు కుటుంబాల మధ్య జరిగిన గొడవను గ్రామ సమస్యగా మార్చి గ్రామస్తులపై అక్రమ కేసులు పెట్టారని అనితకి గ్రామ మత్సకారులు ఫిర్యాదు చేశారు. వెంటనే హోం మంత్రి బాపట్ల జిల్లా ఎస్పీతో ఫోన్ లో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో రామా పురం మత్సకారులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే పరిష్కరించాలి ఫోన్లో ఆదేశాలు జారీ చేశారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకున్నందుకు హోం మినిస్టర్ అనితకి రామాపురం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

Truth of News సూర్య http://www.suryavastavam.com వాస్తవం

అమరావతి

గుంటూరు, ఉమ్మడి కృష్ణా

## ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని సత్కరించిన జగ్గయ్యపేట నియోజకవర్గం కన్వీనర్ మన్నే శ్రీనివాసరావు



జగ్గయ్యపేట, సూర్యా వాస్తవం : ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదివారం జగ్గయ్యపేట పర్యటనలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గం కన్వీనర్ మన్నే శ్రీనివాసరావు ఇంటికి విచ్చేశారు. వారిని సత్కరించిన మన్నే శ్రీనివాసరావు, వారి ఇంట్లో బిజెపి నియోజకవర్గం కార్యకర్తలను, నాయకులను పలకరించిన మంత్రి, ప్రజా సమస్యలను తెలుసుకొని వారి దృష్టికి తీసుకొని రావాలని తెలియజేశారు. అలాగే పార్టీ అభివృద్ధి కోసం పని చేయాలని కోరారు. జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రి లో డయేరియా బాధిత రోగులను పరామర్శించారు. మంత్రి సత్యకుమార్ ని నియోజకవర్గం సీనియర్ నాయకులు జిల్లా కోర్ కమిటీ సభ్యులను కీసర రాంబాబు కలిసి ప్రత్యక్షంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇచ్చే మందులను రోగులకు సరైన పద్ధతిలో ఇవ్వడం లేదు అని వారి దృష్టికి తీసుకుని వెళ్లారు. వెంటనే అధికారులను తగిన చర్యలను తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

## నాదెళ్ల భాస్కర రావు దశదిన

### - కర్మకు హాజరైన జంపాల



రెడ్డిగూడెం, సూర్యా వాస్తవం: మైలవరం నియోజవర్గం రెడ్డిగూడెం మండలం శ్రీరాంపురం గ్రామం నందు జరిగిన, నాదెళ్ల చెన్నకేశవరావు తండ్రిగారైన నాదెళ్ల భాస్కరరావు, దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య అనంతరం భాస్కర్ రావుకి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ ను కలిసిన దేవినేని ఉమ



మంగళగిరి, సూర్యా వాస్తవం: ఏపీ మానవ వనరుల అభివృద్ధి, సమాచార సాంకేతికత, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ శాఖామాత్యులు నారా లోకేష్ బాబు ని మంగళగిరి కేంద్ర టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరావు మర్యాద పూర్వకంగా కలిసి, మాట్లాడారు.

## ఎంపీపీ పాలడుగు జోత్స్నకు ఘన స్వాగతం




విజయవాడ,సూర్యా వాస్తవం: ఢిల్లీలోని నీతి అయోగ్ ఆధ్వర్యంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ నందు జరిగిన ట్రైనింగ్ నీడ్ అసిస్టెంట్ శిక్షణ తరగతులలో పాల్గొని గన్నవరం చేరుకున్న సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల ప్రజలు నాయకులు గన్నవరంలోని విమానాశ్రయం కు చేరుకొని ఇబ్రహీం పట్నం ఎంపీపీ పాలడుగు జోత్స్నకు ఘన స్వాగతం పలికారు. ఆమెతోపాటు ఎంపీడీవో ఉమాదేవి, పాలడుగు దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ మార్కెట్లలో వేయి కోట్ల అవినీతి
### న్యాయవాది రాపోలు భాస్కర్

హైదరాబాద్ (సూర్య వాస్తవం) : తెలంగాణ లో వ్యవసాయ మార్కెట్లలో గత ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు. అధికారుల వేలాది కోట్ల కుంభకోణం పై ఏసీబీ విచారణ చేపట్టి బాద్యులపై చర్యలు చేపట్టాలని హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పిర్యాదు చేశారు. మలక్ పేట కళ్యాణ్ నగర్ లో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూగత ప్రభుత్వం హయంలో సుమారు వేయి కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. నాటి సంబంధిత మంత్రి.ఎమ్మెల్యేలు పాత్ర ఉందని ఆరోపించారు. అధికారుల అక్రమడెప్యూటషన్లు. సంవత్సరాలుగా బదిలీలు లేకుండా తిష్ట వేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డుల నిర్మాణాల కాంట్రాక్టు లలో గోలమాల్. కమిషన్ ఏజెంట్ల లైసెన్స్ ల జారీ లో చేతి వాటం ప్రదర్శించారని వివరించారు. జంట నగరాల్లో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో 2015 ఏర్పాటు చేసిన మన కూరగాయల స్టాల్స్ పథకంలో సుమారు వంద కోట్ల అవినీతి జరిగిందని అన్నారు.రైతులను అన్యాయం చేసినా అధికారులు. గత ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల వ్యవహారాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## కేటీఆర్, హరీష్ రావు రాజీనామాలు సిద్ధం చేసుకోవాలి

జగిత్యాల (సూర్య వాస్తవం) : జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూ హరీష్ రావు రాజీనామా పత్రాన్ని సిద్ధం చేసుకోండి. ఎక్కమొత్తంలో రైతు రుణమాఫీ చేస్తునం. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు కూడా నష్ట పరిహారం అందిస్తాం. దేశంలో ఎక్కడా లేని విధానం పంటల బీమా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. వరికి మద్దతు ధరకు అదనంగా 500 బోనస్ చెల్లిస్తాం. రాష్ట్రం లో కనుమరుగైన బి ఆర్ ఎస్ పార్టీ గురించి మేము మేము ఆలోచన చేయము. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరడం అవకాశవడానికి నిదర్శనం. కాంగ్రెస్ పార్టీ సుస్థిరంగా ఉందని అన్నారు. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆగస్ట్ 15 లోపల ఏక కాలంలో రెండు లక్షలు చెల్లించాలనే మంత్రి వర్గ నిర్ణయం తీసుకోవడం పై రైతుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డీ కి కృతజ్ఞతలు తెలిపారు. ధాన్యం సేకరణలో రైతుల వెంట ఉండి సేకరించాం. సీఎం రేవంత్ రెడ్డీకి కృతజ్ఞతగా ప్రతి మండలం లో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించలి. కేటీఆర్, హరీష్ రావు రాజీనామ పత్రం పట్టుకొని సిద్ధం గా ఉండాలని అన్నారు.

## రాంగ్ రూట్ లో వస్తే కేసే

హైదరాబాద్, (సూర్య వాస్తవం) : హైదరాబాద్‌లో కొందరు వాహనదారులు.. భయం, భక్తి లేకుండా వ్యవహరిస్తున్నారు. ట్రాఫిక్ ఫోలిస్ ఉండే సర్కిల్ వద్ద కూడా రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్నారు. అయితే ఇటీవల ఎక్కువగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో రాంగ్ రూట్ డ్రైవింగే ప్రధాన కారణమని గుర్తించిన పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ట్రాఫిక్ రూల్స్ మరింత స్ట్రిక్ట్‌గా అమలు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు యాక్షన్‌లోకి దిగారు సైబరాబాద్ పోలీసులు. అంతేకాదు రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపేవారిపై.. 336 సెక్షన్ కింద కేసు ఫైల్ చేయడం షురూ చూశారు. రాంగ్‌రూట్‌లో వచ్చి పట్టుబడిన వాహనదారులపై సంబంధిత లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లో ఈఎఫ్‌ఐ నమోదు చేసి, చార్జ్‌షీట్ ఫైల్ చేస్తున్నారుశుక్రవారం ఒక్కరోజే సైబరాబాద్ కమిషనరేట్ జోన్‌లో రాంగ్ రూట్‌లో వాహనాలు.. నడిపిన 93 మందిని గుర్తించి కేసులు బుక్ చేశారు. అందులో 11 మందిపై ఈఎఫ్‌ఐ నమోదు చేశారు. అత్యధికంగా గచ్చిబౌలి పీఎస్ పరిధిలో 32 మంది రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తూ పట్టుపడినట్లు తెలిపారు. వారిలో నలుగురిపై ఈఎఫ్‌ఐలు నమోదు చేశామన్నారు. ఐఖఊః పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురు పట్టుబడగా, ఒకరిపై ఈఎఫ్‌ఐ ఫైల్ అయింది. రాంగ్‌రూట్‌లో వాహనాలు నడపడం వల్ల రాంగ్‌సైడ్ వచ్చే వాహనదారులకే కాకుండా.. సవ్యమైన మార్గంలో వస్తున్నవారు కూడా ప్రమాదాలకు గురవుతున్నారు. ఫైన్స్ వేసినా కొందరిలో మార్పు రావడం లేదు. అందుకే ఇలా నిర్లక్ష్యంగా వాహనాలు నడిపేవారిపై సెక్షన్ 336 కింద ఎఫ్‌ఐఆర్ నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుల్లో మూడేండ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుంది. ఇలా రాంగ్ రూట్స్‌లో వాహనాలు నడిపేవారిని ట్రాక్ చేసేందుకు.. పలు ప్రాంతాల్లో ఏఎన్‌పీఆర్ కెమెరాలు ఏర్పాటు చేశారు. సో.. ఇకపై రాంగ్ రూట్‌లో వెళ్లారంటే.. మీరు జైలుకు వెళ్లాల్సిందే.

## క్రేజ్ రీల్స్ చేసే వారికి స్వీట్ వార్నింగ్




హైదరాబాద్, (సూర్య వాస్తవం) : క్రేజ్ కోసం, ఓవర్ నైట్ స్టార్ అయిపోవాలని కొందరు యువత పిచ్చి పనులు చేస్తున్నారు. ఆ పిచ్చి ఎలా ఉంటుందంటే, రీల్స్ చేయడానికి ప్రయత్నించి చెరువులో పడి చనిపోతున్నారు కొందరు. కాలువల్లో పడి కొట్టుకుపోతున్నారు మరికొందరు. కొందరైతే అవతలి వ్యక్తుల ప్రాణాల మీదకి తేవడంతో పాటు కొన్నిసార్లు తమ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు. కొందరైతే ఫేక్ వీడియోలు క్రియేట్ చేసి కేసుల్లో ఇరుక్కుంటున్నారు. తాజాగా ఓ యువకుడు నడుస్తున్న బస్సు ముందు అకస్మాత్తుగా పడుకున్నాడు. బస్సు వెళ్లిపోయాక ఎంచక్కా లేచి పక్కకు వెళ్లిపోయారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ రోడ్డు మీద రీల్‌ను చిత్రీకరించే ప్రయత్నంలో ఓ యువకుడు నడుస్తున్న బస్సు ముందు అకస్మాత్తుగా పడుకున్నాడు. అలాంటి ప్రమాదకరమైన స్టంట్ చేస్తూ తన ప్రాణాలను పణంగా పెట్టే ప్రయత్నం చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రీల్స్ పిచ్చిలో యువకుడు ప్రమాదకరమైన స్టంట్ చేసిన వీడియోపై నెటిజన్స్ ఘాటుగా స్పందిస్తున్నారు. కొందరు వాడు పైకి పోయింటే బాగుండేదని చెబుతుంటే, అతన్ని వెంటనే "అరెస్ట్" చేయాలని కొందరు నెటిజన్లు పోలీసులను కోరుతున్నారు.

# అనారోగ్యం కారణంగానే ఆత్మహత్య

హైదరాబాద్, (సూర్య వాస్తవం) : కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇంట్లో విషాదం నెలకొంది మేడిపల్లి సత్యం భార్య రూపా దేవి అల్వాల్ లోని ప్రెసిడెంట్ కాలనీలో తన నివాసంలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆమె మృతదేహాన్ని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించి అక్కడ నుంచి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు రూపాదేవి సత్యం కు ఒక పాప ఒక బాబు ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని ఆత్మహత్యకు గల కారణాలను ఆరా తీస్తున్నారు. కాకా రూపా దేవి ఆత్మహత్య చేసుకున్న సమయంలో మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు తెలుస్తోంది.మేడిపల్లి సత్యం 12 ఏళ్ల క్రితమే రూపాదేవిని ప్రేమించి వివాహం చేసుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ముందుగా బషీరాబాద్ లోని విల్లాస్ లో నివాసం ఉండేవారు. ఇటీవల కాలంలో అల్వాలలోని పంచ శీల కాలనీలో రోడ్ నెంబర్ 12లో నివాసం ఉంటున్నారు. గతంలో మేడ్చల్ జిల్లాలోని మునిరాబాద్ లో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తుండగా ఆ తర్వాత బదిలీలలో భాగంగా వికారాబాద్ రూపా దేవిని ట్రాన్స్‌ఫర్ చేశారు. ప్రస్తుతం మేడ్చల్ మండలంలో రావల్ కోల్ ప్రభుత్వ పాఠశాలలో సోషల్ టీచర్ గా పని చేస్తున్నారు. రూపా దేవి గత మూడు రోజులుగా విధులకు హాజరుకాపడ లేదని స్కూల్ యాజమాన్యం తెలిపింది. అందరితో మమేకమై ఉండే రూపా దేవి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమంటున్నారు తోటి ఉపాధ్యాయులు. చిన్నచిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ ఎంత ధైర్యంగా ఉండేటటువంటి వ్యక్తి ఈరోజు తమ మధ్య లేకపోవడం దురదృష్టకరమంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. ఆమె మరణం పట్ల విద్యార్థులు సైతం షాక్‌కు గురయ్యారు.అల్వాల్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రాత్రి 11 గంటల సమయంలో పోలీసులకు ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లు ఫిర్యాదు రాగా, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. గత మూడు సంవత్సరాల నుంచి ఆమె అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లుగా రూపా దేవి కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. రాత్రి భోజనం చేసిన తర్వాత తీవ్ర కడుపు నొప్పి వచ్చినట్లు కుటుంబీకులు తెలిపారు. అయితే గదిలోకి వెళ్లిన ఆమె.. భర్త సత్యంకి కాల్ చేసి తన సమస్యను చెప్పుకొని ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. ఇదిలా ఉండగా, మొదటగా భార్యాభర్తల మధ్య భేదాలు కారణంగా రూపా దేవి ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రచారం జరిగింది. కానీ అలాంటిదేమి లేదని, అనారోగ్య సమస్యల కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఆమె అంత్యక్రియలు తిరుమలగిరి స్మశాన వాటికలో నిర్వహించారు.

# లంచం కోసం వేధింపులు..
## - ఏసీబీ అధికారుల ఎంట్రీతో పరార్

కరీంనగర్, (సూర్య వాస్తవం) : ఏసీబీ అధికారులకు చివరి క్షణంలో చిక్కకుండా తప్పించుకున్న ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. ఇసుక ట్రాక్టర్ల యజమానులను వేధిస్తున్న ఓ పోలీస్ అధికారిని పట్టుకునేందుకు ఏసీబీ అధికారులు వల పన్నారు. అయితే ఇలా చిక్కినట్లే చిక్కి సదరు ఎస్ఐ జారుకున్నాడు. బాధితుల నుండి డబ్బులు తీసుకునే క్రమంలో ఏసీబీ అధికారులు పట్టుకోవాలని వ్యూహం రచించారు. అయితే వారిని గమనించిన ఎస్ఐ తప్పించుకుని పరుగులు పెట్టాడు.కరీంనగర్ జిల్లాలోని రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధలో ఇసుక ట్రాక్టర్ల రవాణా విషయంలో చోటు చేసుకున్న లావాదేవీల్లో అక్కడి ఎస్ఐకి రూ. 25 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. అయితే డబ్బులు ఇవ్వడంలో జాప్యం జరిగింది. దీంతో తరుచూ వేధిస్తున్న సదరు ఎస్ఐపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే మధ్యవర్తి ద్వారా ఈ డబ్బులు ఇచ్చేందుకు నిర్ణయం జరగగా, డబ్బులు తీసుకుంటున్న క్రమంలో ఎస్ఐని రెడ్ హ్యాండెడ్‌గా పట్టివ్వాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో.. శుక్రవారం రాత్రి 11 గంటల నుండి 12 గంటల ప్రాంతంలో బాధితులు, ఏసీబీ అధికారులు స్టేషన్ కు చేరుకున్నారు.అయితే ఎస్ఐని పోలీస్ స్టేషన్‌కు పిలిపించగా, ఆయన స్టేషన్ కు చేరుకున్న తరువాత ఏసీబీ అధికారులను గమనించిన ఎస్ఐ వెంటనే వెనక్కి తిరిగి పరుగులు తీశాడు. దీంతో అతన్ని పట్టుకోలేకపోయిన ఏసీబీ అధికారులు మధ్యవర్తిని అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న ఎస్ఐ ఆచూకి కోసం ఏసీబీ అధికారులు గాలింపు చేపట్టారు. కాగా, ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న ఏసీబీ అధికారులు దర్యాప్తు చేపట్టారు.

# సీబీఎన్‌తో పోటీ పడే అవకాశం వచ్చింది




హైదరాబాద్, (సూర్య వాస్తవం) : బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్డ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ 24వ వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్, ప్రస్తుత ఏపీ సీఎం చంద్రబాబులను గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ ఆలోచనతో ఏర్పడ్డ ఈ ఆసుపత్రి 24ఏళ్లుగా కోట్లాది మందికి సేవలందించడం సంతోషంగా ఉందన్నారు. పేదలకు సేవలందించే ఉద్దేశంతో ఆనాడు ఎన్టీఆర్ ఈ ఆసుపత్రి నిర్మాణానికి పూనుకున్నారని తెలిపారు. ఎన్టీఆర్ ఆలోచన విధానాలను కొనసాగించాలని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు ఆసుపత్రిని పూర్తి చేసి పేదలకు సేవలు అందించేలా చేశారన్నారు. పేదలకు వైద్య సేవలు అందించాలన్న ఎన్టీఆర్ ఆలోచనలు అమలవుతున్న తీరు చూసి ఆయన మనల్ని స్వర్గం నుంచి ఆశీర్వదిస్తారని చెప్పారు.ఆసుపత్రికి సంబంధించి ఎలాంటి సహకారం కావాలన్నా తమ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమంలో చంద్రబాబు నాయుడుతో పోటీ పడి పని చేసే అవకాశం తనకు గతంలో వచ్చిందని నాటి రోజులను గుర్తు చేసుకున్నారు. అభివృద్ధి, సంక్షేమంలో ప్రపంచానికి తెలుగు రాష్ట్రాలు ఆదర్శంగా నిలవాలన్నారు. తెలంగాణలో హెల్త్ టూరిజం హబ్?ను ఏర్పాటు చేయాలని తమ ప్రభుత్వం ఆలోచిస్తోందని ఈ సందర్భంగా వెల్లడించారు. అన్ని రకాల వైద్య సేవలు అందేలా హెల్త్ టూరిజం హబ్ ఉంటుందని చెప్పారు. ఇందులో బసవతారకం ఆసుపత్రికి చోటు ఖచ్చితంగా ఉంటుందని భరోసా కల్పించారు.వెయ్యి ఎకరాల్లో హెల్త్ టూరిజం హబ్‌ను ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు ప్రకటించారు. ప్రపంచ దేశాల నుంచి ఎవరైనా హైదరాబాద్‌కు వస్తే అన్ని రకాల వైద్య సేవలు అందుతాయనేలా తీర్చిదిద్దుతామన్నారు. రాజకీయం, సంక్షేమం ఈ రెండింటిని ఎన్టీఆర్ వారసత్వంగా ఇచ్చారని కీర్తించారు.ఎన్టీఆర్ మూడో తరం కూడా దీనిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. నందమూరి బాలకృష్ణ తనను 25వ వార్షికోత్సవంకు రావాలని కోరుతున్నారు.. 30వ వార్షికోత్సవానికి కూడా తానే వస్తానని సీఎం రేవంత్ చెప్పారు. ఆస్పత్రి లీజ్ వివాదాన్ని క్యాబినేట్ నిర్ణయం తీసుకుని పరిష్కరించామన్నారు.

# దొంగను కొట్టి చంపిన స్థానికులు

హైదరాబాద్, (సూర్య వాస్తవం) : సికింద్రాబాద్‌లో అర్ధరాత్రి సెల్ ఫోన్ స్నాచింగ్ ముఠా హల్‌చల్ చేసింది. వీరని పోలీసులు పట్టుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. ఈ క్రమంలోనే వారిపైకి కాల్పులు జరిపినట్టు సమాచారం. అయితే పోలీసులు వెర్షన్ వేరేగా ఉంది. సికింద్రాబాద్‌లో సెల్ ఫోన్ స్నాచింగ్ చేస్తున్న ముఠా తిరుగుతోంది. ఎప్పటి నుంచో ఫిర్యాదులు అందుకుంటున్న పోలీసులు నిన్న రాత్రి సడెన్ విజిట్ చేశారు. అప్పటికే ఆ ప్రాంతంలో ఉన్న ఆ ముఠా పారిపోయేందుకు యత్నించింది. పారిపోతున్నా దొంగల ముఠాను పట్టుకునేందుకు పోలీసులు వెంబడించారు. ఈ క్రమంలోనే కాల్పులు జరిపినట్టు తెలుస్తోంది. సెల్ ఫోన్ స్నాచింగ్ ముఠాపై ఒక రౌండ్ కాల్పులు చేశారని అంటున్నారు. చివరకు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి పారిపోయే క్రమంలోజరిగిన పెనుగులాటలో మిస్‌ఫైర్ అయిందని పోలీసులు చెబుతున్నారు. అసిఫ్ నగర్ పీఎస్ పరిధిలోని ఓ ఇంట్లో దొంగతనానికి ఓ వ్యక్తి చొరబడ్డాడు. ఈ క్రమంలోనే శబ్దాలు వచ్చాయి. వెంటనే నిద్రలేచిన ఆ ఇంట్లోని వ్యక్తులు దొంగను పట్టుకున్నారు. దొరికిన వ్యక్తిని పోలీసులకు ఫోన్ చేసి అప్పగించే లోపు రెండు దెబ్బలు వేశారు. ఇంతలో పోలీసులు రానే వచ్చారు. తీవ్ర గాయాలతో ఉన్న అతన్ని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇలా తరలిస్తుండగానే ఆ వ్యక్తి చనిపోయాడు. అసలు ఆ వ్యక్తి ఎవరు అనేది మాత్రం పోలీసులకు తెలియడం లేదు. దీనిపై విచారణ చేస్తున్నారు. జిహెచ్ఎంసిలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసం ఓవ్యక్తి కొందరిని మోసం చేశాడు. సర్కిల్ 19 యూసఫ్ గూడ పరిధిలోని బోరబండ సైట్ 2 లో ఎస్ఎఫ్ఏగా పనిచేస్తున్న శ్రీనివాస్ ఈ పని చేశాడు. తన కింద పనిచేసే కొంతమంది మహిళలను బెదిరించి ఉద్యోగం మాన్పించాలనే యత్నించాడు. ఆ ఉద్యోగాల్లో వేరే వాళ్లను నియమించాలని చూశాడు. దీని కోసం లక్షల్లో వసూలు చేశాడు. నిత్యం వివాదాల్లో ఉండే శ్రీనివాస్‌పై ఇటీవల బోరబండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. శానిటేషన్ సిబ్బంది రాకపోయినప్పటికీ సంతకాలు ఫోర్జరీ చేసి డబ్బులు తీసుకునేవాడు. ఇన్ని ఆరోపణలు ఉన్నప్పటికీ అతనిపై చర్యలు తీసుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు.

## పాతబస్తీలో వరుస హత్యలు

హైదరాబాద్, (సూర్య వాస్తవం) : హైదరాబాద్ పాతబస్తీలో అర్ధరాత్రి మరో హత్య కలకలం రేపింది. పాతబస్తీ దాని పరిసర ప్రాంతాల్లో వరుస హత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. పాతబస్తీలో వరుస హత్యలు దాడులు జరిగి 24 గంటలు గడవక ముందే మరొక హత్య వెలుగులోకి రావటం వణుకు పుట్టిస్తోంది. హైదరాబాద్ పాతబస్తీలోని నవాబ్ సాబ్ కుంట పరిధిలోని అచ్చిరెడ్డి నగర్ లోని ఒక ఇంట్లో మొహమ్మద్ జాకీర్ హుస్సేన్ అనే వ్యక్తి అత్యంత పాశవికంగా హత్యకు గురయ్యాడు. మృతదేహాన్ని గమనించిన స్థానికులు.. పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.అచ్చిరెడ్డినగర్ లో జాకీర్ హుస్సేన్ అనే వ్యక్తి తెలిసిన బంధువుల ఇంటికి వెళ్లగా, హత్యకు గురైనట్లు పోలీసులు నిర్ధారించారు. జాకీర్ హుస్సేన్ ను బండరాయితో కొట్టి చంపినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని క్లూస్ టీమ్ సహాయంతో దర్యాప్తు చేపట్టారు. అయితే ఘటనకు వివాహేతర సంబంధమే కారణమని అనుమానిస్తున్నారు. గత కొన్ని రోజులుగా వివిధ ప్రాంతాల్లో అర్ధరాత్రి వేళ పోలీస్ పెట్రోలింగ్ ఉన్నా నేరాలు జరుగుతున్నాయని స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. నేరస్థులపై నిఘా తగ్గిపోవడం, అర్ధరాత్రి వేళ పోలీస్ పెట్రోల్ వ్యవస్థ నిస్సారంగా మారడంతో నేరాలు ఎక్కువ అయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి.

## 14 రోజులు దర్శనం ఇవ్వని జగన్నాధుడు...

భువనేశ్వర్, (సూర్య వాస్తవం) : పూరీలోని జగన్నాథ ఆలయంలో ప్రతి సంవత్సరం జగన్నాథ రథయాత్రను నిర్వహిస్తారు. జగన్నాథుని ఈ రథయాత్ర ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఈ ఏడాది కూడా జగన్నాథ రథయాత్రకు ఉత్సాహంగా సన్నాహాలు చేస్తున్నారు. జగన్నాథ రథయాత్రకు ముందు.. సహస్త్రధార స్నాన ఆచారం నిర్వహించబడుతుంది. ఆ తర్వాత హిందూ విశ్వాసం ప్రకారం 14 రోజుల పాటు స్వామిని భక్తులు దర్శనం చేసుకోలేరు.జ్యేష్ఠ మాసంలోని పౌర్ణమి రోజున సహస్త్రధార స్నానం చేస్తారు. ఆ రోజును "దేవ స్నాన పూర్ణిమ" అని కూడా అంటారు. ఈ రోజున ఆలయ ప్రాంగణంలోని భారీ సంఖ్యలో భక్తులు భారీగా తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సంవత్సరం దేవ స్నాన పూర్ణిమను జూన్ 22, 2024 శనివారం జరుపుకుంటారు.ప్రతి సంవత్సరం జ్యేష్ఠ మాసం పౌర్ణమి రోజున పూరీలోని జగన్నాథ దేవాలయంలో జగన్నాథుడు, అతని సోదరుడు బలరాముడు, సోదరి సుభద్రలకు సహస్త్రధార స్నాన ఆచారం నిర్వహిస్తారు. ఈ ఆచారం చాలా వైభవంగా జరుపుతారు. సహస్త్ర ధార స్నానానికి చాలా ప్రాముఖ్యత ఉంది.

## డీఎస్సీకి 2.70 లక్షల దరఖాస్తులు

హైదరాబాద్, (సూర్య వాస్తవం) : తెలంగాణలో 11,062 టీచర్ పోస్టుల భర్తీకి జులై 17 నుంచి కంప్యూటర్ ఆధారిత డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. డీఎస్సీ దరఖాస్తు గడువు జూన్ 20తో ముగియగా.. మొత్తం 2,79,956 దరఖాస్తులు అందాయి. అత్యధికంగా హైదరాబాద్ జిల్లా నుంచి 27,027 దరఖాస్తులు రాగా.. తర్వాత నల్గొండ నుంచి 15,610 దరఖాస్తులు అందాయి. నాన్‌లోకల్ కోటా (5 శాతం) కింద అవకాశం ఉండటంతో ఇతర జిల్లాలకు చెందినవారు కూడా.. హైదరాబాద్ జిల్లాలో అధికంగా దరఖాస్తులు వచ్చాయి. ఇక అతి తక్కువగా మేడ్చల్ జిల్లా నుంచి 2,265 దరఖాస్తులు రాగా.. ఆ తర్వాత జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి 2,828 దరఖాస్తులు అందాయి. ఈ లెక్కన ఒక్కో పోస్టుకు 25 చొప్పున పోటీపడుతున్నారు.డీఎస్సీ పోస్టులకు సంబంధించి.. డీఎడ్, బీఎడ్ పూర్తిచేసి టెట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు సెకండరీ గ్రేడ్ టీచర్(ూఉ), స్కూల్ అసిస్టెంట్(ూం).. రెండు పోస్టులకు దరఖాస్తుకు అర్హులు. బీఈడీ పూర్తిచేసి టెట్ ఉత్తీర్ణత ఉన్నవారు స్కూల్ అసిస్టెంట్‌లోనే రెండు సబ్జెక్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ ప్రకారం డీఎస్సీకి పోటీపడే అభ్యర్థుల సంఖ్య 2 లక్షల వరకు ఉండవచ్చని విద్యాశాఖ అంచనా వేస్తోంది. ఇటీవల నిర్వహించిన టెట్ పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి డీస్సీకి ఉచితంగా అర్హత కల్పించింది. దీంతో 23,919 మంది అభ్యర్థులు దరఖాస్తు ఫీజు చెల్లించకుండానే దరఖాస్తు చేసుకున్నారు.తెలంగాణలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఫిబ్రవరి 29న 'మెగా డీఎస్సీ–2024' నోటిఫికేషన్ పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన సంగతి తెలిసిందే. అభ్యర్థుల నుంచి మార్చి 4 నుంచి జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం ఖాళీల్లో సెకండరీ గ్రేడ్ టీచర్ (ూఉ)– 6,508 పోస్టులు, స్కూల్ అసిస్టెంట్–2,629 పోస్టులు, లాంగ్వేజ్ పండిట్– 727 పోస్టులు, పీఈటీ(వ్యాయామ ఉపాధ్యాయులు)–182 పోస్టులు, స్పెషల్ ఎడ్యుకేషన్(స్కూల్ అసిస్టెంట్)–220 పోస్టులు, స్పెషల్ ఎడ్యుకేషన్ (ఎస్జీటీ)– 796 పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టుల భర్తీకి జులై 17 నుంచి 31 వరకు రెండువారాలపాటు డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు.

## హడావిడి తప్ప ఆచరణ ఏదీ

హైదరాబాద్, (సూర్య వాస్తవం) : కేబినెట్‌లో చర్చించి రుణామాఫీ చేసినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడి చేస్తోందని బీఆర్ఎస్ విమర్శించింది. రూ.31 వేల కోట్లలో ఒక్క రూపాయి రుణమాఫీ చేయకుండానే దానిని పెద్దా సాయంగా రేవంత్ ప్రభుత్వం బూతద్దంలో చూపుతుందని ఆ పార్టీ నేతలు మండిపడ్డారు. క్యాబినెట్ చర్చ కాగానే రుణమాఫీ చేసినట్లు ఒక సెక్షన్ మీడియా చిత్రీకరిస్తున్నదని.. పిల్ల పుట్టక ముందే మీడియా కుల్లకుడుతుందని విమర్శించారు. ఏడు నెలల తర్వాత చర్చ జరిగినందుకు సిగ్గుపడాలి .. దాని గురించి మీడియా వార్తలు రాయాలని బీఆర్ఎస్ సలహా ఇచ్చారు. ఆలు లేదు చూలు లేదు .. కొడుకు పేరు సోమలింగం అన్నట్లు మీడియా తీరు ఉంది. బీఆర్ఎస్ పాలనలో ఒక్క రోజు ఆలస్యమైతే మీడియా, మేధావులు ఒంటి కాలి మీద లేచేవారన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిరంజన్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు మీడియాతో మాట్లాడారు. రైతాంగం ఉసురుపోసుకుంటున్నా ఇప్పుడు మేధావులు నోరెత్తడం లేదు .. మీడియా ప్రభుత్వానికి మద్దతు పలుకుతుందన్నారు. డిసెంబరు 9 రుణమాఫీ అని చెప్పి .. హోల్ సేల్ గా 70 లక్షల మంది రైతులను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ వట్టి బోగస్ .. 5 ఎకరాల వరకు ఉన్న రైతులకు రుణమాఫీ అంటున్నారు. 5 ఎకరాలు ఉన్న వారికి రూ.2 లక్షల రుణం ఏ బ్యాంకు ఇవ్వదన్న విషయం తెలియదా అని ప్రశ్నించార. అసలు ఏ క్యాటగిరీ, ఏ ప్రాతిపదికన రుణమాఫీ చేస్తుందో ప్రభుత్వం వివరాలు విడుదల చేయాలని డిమాండ్ లచేశారు. హామీల అమలులో కాంగ్రెస్ విఫలం అయిందని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సీజన్లు అయిపోయిందన్నారు.ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ ను స్థాయికి మించి దుర్భాషలాడారని,రైతుబంధు రెండు పంటలకు కాదు మూడు పంటలకు ఇస్తానన్నాడని రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు.

# ఫూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యాన పాలాభిషేకం




బద్వేలు, సూర్యా వాస్తవం: పట్టణంలోని పూలే విగ్రహం వద్ద పూలే ఆశయ సాధన సమితి చైర్మన్ బద్వేల్ గురుమూర్తి,వైస్ చైర్మన్ యు. వెంకటరమణ యాదవ్ ఆధ్వర్యంలో ముందుగా పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.బి.సి లు రాజకీయంగా ఎదగాలనే విశ్వాసంతో,నమ్మకంతో రాష్ట్ర టిడిపి అధ్యక్ష పదవి బిసి వర్గానికి చెందిన పల్లా శ్రీనివాస యాదవ్ కు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి ఎన్టీ రామారావు టైం నుండి నేటి చంద్రబాబు నాయుడు పాలన వరకు తెలుగుదేశం పార్టీ బీ.సీ లకు రాజకీయ చైతన్యము, పాలనలో భాగస్వామ్యం కల్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే అని బీసీలందరూ రుణపడి ఉంటారని,బి.సి ల సమస్యల పట్ల,అభివృద్ధి పట్ల అవగాహన వున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అపరిష్కృతంగా ఉన్న బి.సి ల న్యాయమైన కోరికలు అన్నీ నెరవేరుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో పూలే బీసీ కమ్యూనిటీ భవనాలను నిర్మించి బీసీ లలో ఐకమత్యాన్ని, చైతన్యాన్ని నింపడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన మొల్ల సాహితీ పీఠం అధ్యక్షులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ జనాభాలో 50 శాతం ఉన్న బీసీలకు అన్నిరంగాలలో ముఖ్యమంత్రి చంద్రబాబును నాయుడు పాలనలో అభివృద్ధి జరుగుతుందని, తెలుగుదేశం పార్టీ అంటే బి.సి ల పార్టీ అని తెలూగుదేశం ప్రభుత్వం రావడం బి.సి ల,రాష్ట్ర ప్రజలందరి అదృష్టం అని కొనియాడారు. యు.వెంకటరమణ యాదవ్ మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో బీసీ భవనం నిర్మాణము చేయాలని కోరుతూ,తెలుగుదేశం ప్రభుత్వానికి బీ .సీ లందరూ విశ్వాసపాత్రులుగా ఉండాలని పిలూపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జె.సింగరయ్య యాదవ్ రాష్ట్ర యాదవ సంఘం సెక్రటరి,బి.సి సంఘం నాయకులు కె.సింగరయ్య, ఎస్.ఎన్ సుబ్బరాయుడు, రాష్ట్ర బి.సి సంఘం నాయకులు టి.రామసుబ్బయ్య యాదవ్, ప్రైవేట్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.వెంకటయ్య యాదవ్ , తెలుగుదేశం పార్టీ నాయకులు నానబాల వెంకటేశ్వర్లు,సాంబశివా రెడ్డి,ప్రభుత్వ పెన్షన్ల సంఘం నాయకులు కె.బ్రహ్మయ్య,దళిత సంఘం నాయకులు ఒ.యస్.వి ప్రసాద్,పూలే ఆశయ సాధన సమితి సభ్యులు రామయ్య ముదిరాజ్,రితేష్,లెక్చరర్ రవి,రజనీష్ యాదవ సంఘం నాయకులు బాలచెన్నయ్య యాదవ్, గుజరాత్ సుబ్బరాయుడు యాదవ్,యర్రగొల్ల గోపయ్య యాదవ్,యాలపుల సుబ్బరాయుడు యాదవ్,వుంటా నరసింహులు యాదవ్, రామనబోయిన తిరుపాలు యాదవ్,యం.బాలయ్య యాదవ్,కె.చంద్ర యాదవ్,వాకా వాసు యాదవ్,ఆవుల వెంకటసుబ్బయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల అభినంద సభ



బద్వేలు , సూర్యా వాస్తవం: బద్వేలు నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆహ్వానం మేరకు బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త రితేష్ రెడ్డి పాల్గొన్నారు. విభిన్న ప్రతిభావంతుల (దివ్యంగుల) అభినందన సభ ను ఉద్దేశించి సమన్వయకర్త రితేష్ రెడ్డి మాట్లాడుతూ దివ్యంగులకు గత ప్రబుత్వం ఏమి చేసిందో అందరికీ తెలిసిన విషయమే అందికే కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టంకట్టారు. అధికారాన్ని ఇచ్చారు. అయితే ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన నెలరోజుల లోపే మాట నిలబెట్టుకోవటం చాలా ఆనందంగా ఉంది. ఇలా రాష్ట్రంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుంది. విభిన్న ప్రతిభావంతులకు నేడు చెప్పిన హామీని నెరవేర్చారేమో, అదేవిధంగా ప్రతీ వర్గానికి మేలు చేసి సంక్షేమాన్ని అందించే దిశగా అడుగులు వేస్తామని, నియోజకవర్గ పరిధిలోని దివ్యంగులకు ఏ సమస్యలు ఉన్నా అండగా ఉంటానని ఇప్పటికే పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యలను, వారి లేఖలను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకెళ్తామని హామీ ఇచ్చారు.

# రాముల వారి రధోత్సవంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్



బంగారుపాళ్యం , సూర్య వాస్తవం: నియోజకవర్గంలోని తవణంపల్లె మండలం, టి.పుత్తూరు గ్రామంలో ఆదివారం శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజు రధోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రధోత్సవానికి ఉభయదారులుగా వ్యవహరించిన కృష్ణమూర్తి నాయుడు ఆహ్వానం మేరకు ఆదివారం చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకే.బాబు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళిమోహన్, ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త సిద్దేశ్వరరెడ్డి, స్థానిక సర్పంచ్ రవిచంద్రరెడ్డి, ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని రథానికి పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో శ్రీ సీతారామ లక్ష్మణులకు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వామి, అమ్మవార్ల ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే మురళిమోహన్ కు వేద ఆశీర్వాదం అందించారు.ధర్మకర్త సిద్దేశ్వరరెడ్డి, ఉభయదారులు కృష్ణమూర్తి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ రథోత్సవంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో కేరళ వాయిద్యం, చండీవాయిద్యం, కీలుగుర్రాలు, కొయ్యకాళ్ళ నృత్యం, పులివేషం, నయాండీ మేళం, చెక్క భజనలు, కోలాటాలు, డ్రమ్స్, మొదలైన వేడుకలతో రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్, నియోజకవర్గ, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# రెవిన్యూ శాఖ మంత్రిని కలిసిన బుస్సా నాగరాజు గౌడ్



బంగారుపాల్యం, సూర్య వాస్తవం: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాలెం మండలానికి చెందిన టిడిపి నాయకులు రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి సత్యప్రసాద్ గౌడ్ ను విజయవాడ తాడేపల్లి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు, బంగారు పాళ్యం మండల దస్తావేజులేఖరుల సంఘం అధ్యక్షులు బుస్సా నాగరాజ గౌడ్ మాట్లాడుతూ, బంగారుపాళ్యం సబ్-రిజిస్టార్ కార్యాలయం అద్దె భవనంలో ఉన్నందున శాశ్వత స్వంతభవనం ఏర్పాటు చేయువలసినదిగా తెలియజేశారు.అందుకు అనుకూలంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ గౌడ్ స్పందించి వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎ.పి.గీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ తాతజయప్రకాష్ గౌడ్, పూతలపట్టు నియోజకవర్గం ఈడిగ గౌడ్, బిసి సాధికారత సమితి సభ్యులు కొత్తపల్లి రెడ్డప్ప గౌడ్ , చిత్తూరు జిల్లా ఈడిగ గౌడ్ సంఘం యువసేన ప్రధాన కార్యదర్శి లేబాకుల మురళి గౌడ్, బంగారు పాళ్యం మండల తెలుగు యువత అధ్యక్షులు రవేష్, నల్లంగాడు మాజీయం.పి.టి.సి.రాజమాణిక్యంగౌడ్, టిడిపి నాయకులు హేమచంద్ర,బాలక్రిష్ణ, రెడ్డి ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లలను చక్కగా చదివించి వారు దేశానికి ఉపయోగపడేలా చూసుకోవాలి



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): తల్లిదండ్రులు పిల్లలను చక్కగా చదివించి వారు దేశానికి ఉపయోగపడేలా చూసుకోవాలని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక బుశెట్టి కళ్యాణమండపం నందు సివియస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి 10వతరగతి నందు అధికమార్కులు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ప్రొత్సాకంగా ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ విద్యకు మించిన ఆస్తి లేదన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వాల్సిన ఆస్తి చదువే అని, తల్లిదండ్రులు పిల్లలను చక్కగా చదివించి వారు దేశానికి ఉపయోగపడేలా చూసుకోవాలని తెలిపారు. ప్రపంచాన్ని శాసించే శక్తి మానవునికే వుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరులను సోదర భావంతో చూడాలని వివరించారు. అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని, అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాల నుండి 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారు పురస్కారాలను అందజేయడం ఆనందకరమన్నారు. అనంతరం వసంత పేట మున్సిపల్ హైస్కూల్ నుండి ఉత్తమ మార్కులు సాధించిన దివ్య శ్రీతో పాటు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పురస్కారాలను ఎమ్మెల్యే, కడప అడిషినల్ సూపరిండెంట్ ఫోలీస్ లోసారి సుధాకర్, నిర్వాహకులు చింతకుంట వెంకటసుబ్బారావు, చింతకుంట బాబు, సినీనటి అశ్విత, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వంకదార వీరభద్రయ్య, ప్రముఖ న్యాయవాది సివి సురేష్, ప్రముఖ వైద్యుడు డాక్టర్ వరుణ్, ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రచయిత జింకా సుబ్రహ్మణ్యం, ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ, సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

Truth of News సూర్య వాస్తవం http://www.suryavastavam.com

## రాయలసీమ
### కడప, అనంతపురం, చిత్తూరు

# అనుమాన స్థితిలో గుర్తుతెలియని మృతదేహం



బంగారుపాళ్యం, సూర్య వాస్తవం: చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజవర్గం, బంగారుపాలెం మండలం,మొగిలి ఘాట్ వద్ద శనివారం రాత్రి అనుమానాధాస్పద స్థితిలో సుమారు 55 సంవత్సరములు గల ఒక వ్యక్తి మరణించడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు.గత రెండు రోజులుగా ఒంటరి ఏనుగు పరిసర ప్రాంతాల్లో ఉన్నట్లు సమాచారం తెలియడంతో ఈ విషయం తెలిసిన వ్యక్తులు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడ సంచరించే వాళ్ళు కాదు. ఈ విషయం తెలియని వ్యక్తి రాత్రి సమయంలో శనివారం రాత్రి రోడ్డుపై ఒంటరిగా వస్తున్న వ్యక్తి పై ఏనుగు దాడి చేయడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలుపుతున్నారు.మృతి చెందిన వ్యక్తి కర్ణాటక వ్యక్తిగా అనుమానిస్తున్నారు.మృతి చెందిన వ్యక్తిని బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. అయితే అటవీ శాఖ వారు చనిపోయిన వ్యక్తిపై ఏనుగు దాడి జరగలేదని సంఘటన జరిగిన సమయంలో మేము అక్కడికి వెళ్లడం జరిగింది.మృతి చెందిన వ్యక్తి కొన ఊపిరితో ఉన్నాడు.ఏనుగు దాడి చేస్తే ఎలా ఉంటుందో మాకు తెలుసని ఇది పూర్తిగా ఆ వ్యక్తిపై గుర్తుతెలియని వాహనం ఏదైనా ఢీకొనడంతో మృతి చెంది ఉంటాడు అని అంటున్నారు. దీనిపై బంగారుపాళ్యం పోలీసులు దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు ఇస్తామని అంటున్నారు. ఆదివారం సాయంత్రానికి కూడా సమీప బంధువులు ఎవరు రాకపోవడంతో మృతి చెందిన వ్యక్తి ఆచూకీ తెలియలేదని బంగారుపాళ్యం పోలీసులు తెలిపారు.


# 29 మంది కంటి రోగులకు ఆపరేషన్లు



అన్నమయ్య సూర్య వాస్తవం : అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి మండల పరిధిలోని చిన్న ముక్క పల్లె గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 29 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట,రైల్వే కోడూరు,పీలేరు నియోజకవర్గంలోని కె.వి.పల్లె, యర్రావారిపాలెం,కలికిరి,కలకడ,గుర్రంకొండ,పెద్దమండెం,సత్యసాయి జిల్లాలోని కదిరి,ఎన్ పి కుంట కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని చక్రాయపేట,గండి తదితర ప్రాంతాల నుండి వచ్చిన 60 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 29 మంది కంటి రోగులకు ఆపరేషన్లు చేపట్టారు.అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 40 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కోసం మదనపల్లికి చెందిన కీర్తిశేషులు రిటైర్డ్ టీచర్ ఫడితం లక్ష్మయ్య భార్య పద్మావతి రూ.25 వేలు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవీ స్వరూప గుప్తా,ఆస్పత్రి కోశాధికారి శివప్రసాద్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష,ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి,కంటివైద్యులు సురేష్ బాబు,మహాలక్ష్మి,ఆప్తమాలిక్ స్టంట్ మూలి రాజగోపాల్ రెడ్డి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 93 మందికి ఉచిత వైద్య సేవలు

సిద్దవటం సూర్య వాస్తవం :మండలంలోని మాధవరం-1 గ్రామంలోని శాంతి హెల్త్ కేర్ క్లీనిక్ నందు ఆదివారం జరిగిన ఉచిత మెగా వైద్యశిభిరంలో 93 మందికి ఉచిత వైద్య సేవలను అందిచారని శాంతి హెల్త్ కేర్ క్లీనిక్ వైద్యుడు డాక్టర్ బి. లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడపకు చెందిన శ్రీ నారాయణీ కేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఈ మెగా ఉచిత వైద్య శిభిరం నిర్వహించామన్నారు. ఈ వైద్య శిభిరంలో చర్మ, వెంట్రుకల, సుఖ వాధ్యులు. కాస్మటాలజి నిపుణులు డాక్టర్ వి. భార్గవరామ్, స్త్రీవ్యాధి, గర్భిణీ, సంతాప సాఫల్య, ల్యాపరోస్కోపిక్ నిపుణులు డాక్టర్ కె. చరిష్మలు చిన్నపిలలు, పెద్దలకు చర్మవాధులుకు సుఖ వాధ్యులకు, మొటిమలు, నల్లమచ్చలు, మంగు మచ్చలకు, గర్భిణీ స్త్రీలకు వైద్య సేవలు, గర్భ నిరోధక చికిత్సలు, సంతాన సాపల్య చికిత్సలు, ఋతుక్రమ సమస్యలు, వంటి వాటికి ఉచితంగా వైద్య సేవలు అందించి మందులను డిస్కౌంట్ రూపంలో అందించారు.



# తల్లిదండ్రులు జన్మనిస్తే విద్య జీవనం, జీవితం ఇస్తుంది



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): తల్లిదండ్రులు జన్మనిస్తే విద్య జీవనం, జీవితం ఇస్తుందని ఏలూరు జిల్లా పంచాయతీ అధికారి తూతిక విశ్వనాథ్ అన్నారు. ఆదివారం స్థానిక వినాయక నగర్ లోని దేవాంగ కళ్యాణ మండపంలో దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవాంగ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ స్థితిగతులను మార్చేశక్తి విద్యకే ఉందని చదువు ప్రాముఖ్యతను వివరించారు. విద్య ద్వారా వ్యక్తి, కుటుంబం తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే విద్య జీవనం, జీవితం ఇస్తుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలు అధిరోహించాలని సూచించారు. హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ ఆర్డీడీ గుత్తి రాజారావు, హైకోర్టు న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ బంగారు భవిష్యత్కు బాట వేసుకోవాలన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాకూడదని తలచి, ప్రతిభ గల దేవాంగ విద్యార్థులను ప్రోత్సహించి వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సంఘం సేవలను ప్రశంసించారు. దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వుట్టి నాగశయనం మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా సంక్షేమ సంఘానికి దాతలు ఇచ్చిన రూ.20లక్షల వడ్డీతో ప్రతి ఏడాది దేవాంగ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందిస్తున్నామన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాల్లోనిలిచి సమాజ సేవ చేయాలని ఆకాంక్షించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన, స్థానిక ఇంటర్ కళాశాలల్లో చదివి ప్రతి గ్రూపులో మంచి మార్కులు సాదించిన విద్యార్థినీవిద్యార్థులు 68 మందికి రూ.1.65 లక్షల రూపాయలను నగదు ప్రోత్సహక బహుమతులు, ప్రశంశా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఏఈ బత్తల వెంకటసుబ్బయ్య, రాష్ట్ర దేవంగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పుచ్చల రామక్రిష్ణ, ఏపీ మీడియా ఇన్చార్జి గుత్తి త్యాగరాజు, టైలర్స్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షుడు ఆకాశపు స్వామి, దేవాంగ సంక్షేమ సంఘం ప్రదాన కార్యదర్శి గిద్దలూరు ఈశ్వరయ్య, కళ్యాణ మండపం అధ్యక్షుడు రెడ్డి చంద్రశేఖర సుబ్రహ్మణ్యం, గిద్దలూరు మల్లివార్జున. మచ్చా వెంకటసుబ్బరాయుడు. వుట్టి లక్ష్మీనారాయణ, గిద్దలూరు గంగా జలందర్, పోసా వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరు ఆర్టీసీ బస్టాండ్ కు మహర్దశ



రైల్వే కోడూరు, సూర్యా వాస్తవం: కింగ్ మేకర్ ముక్కారూపానంద రెడ్డి, నేటి నుండి ఆర్టీసీ పనులు అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఆర్టీసీ బస్టాండ్ నిరుపయోగంగా అభివృద్ధిలోకి రాలేక సంవత్సరాలు గడుస్తున్నా ఎట్టకేలకు సోమవారం నుండి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్ట నున్నట్లు తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ కింగ్ మేకర్ ముక్కా రూపానంద రెడ్డి తెలిపారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ , జనసేన పార్టీలు అధికారం చేపట్టిన సందర్భంగా ముక్కా రూపానందరెడ్డి, జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి రైల్వే కోడూరు నియోజకవర్గ సమస్యలు తీసుకెళ్లి, మొదటిగా ఆర్టీసీ పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్ట నున్నట్లు ఆయన వెల్లడించారు. గత రెండు రోజుల క్రితం రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని, కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో కలిసి పలు అభివృద్ధి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సుముఖం వెల్లడించి అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ముక్కా రూపానంద్ రెడ్డి తెలియజేశారు. అదే కోవలో ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు ముక్కారూపానంద రెడ్డి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ,రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలు కూడా ఆశగా ఎదురుచూస్తున్న విషయం విధితమే. ఈ నేపద్యంలో ఆదరణకు నోచుకోని రైల్వేకోడూరు ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి మొదటి అడుగుగా ప్రారంభం కానుంది. అదేవిధంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నియోజకవర్గ సమస్యలను అంచలంచెలుగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో పాటు నియోజకవర్గ ముఖ్యనేతలతో చర్చించి, రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి ప్రథంలో ముందుంచేందుకు ముక్కా రూపానందరెడ్డి మొదటి ప్రాధాన్యత ఆర్టీసీ బస్టాండ్ కు ఇవ్వనున్నట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తోపాటు, ముక్కా సాయి వికాస్ రెడ్డి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు పద్ధతి మార్చుకోక పోతే కార్యాలయాలు ముట్టడి చేస్తాం

## –రాష్ట్ర టీడీపీఅధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి



రాజంపేట టౌన్, సూర్య వాస్తవం : ఆదివారం రాజంపేట టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి మీడియా సమావేశం.ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో మాట్లాడుతూ రాజంపేట నియోజక వర్గంలో ఇంకా అధికారులు వైసిపి సేవలో తరిస్తున్నారు. అక్రమ లేఅవుట్లు,అక్రమ మట్టి తరలింపు యదేచ్చగా జరుగు తున్నాయి....పోలీసులు కూడా వారికే వంత పాడుతున్నారు..అన్నారు రాజంపేట మునిసిపల్ కమిషనర్ ఇంకా మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఫోటోతో పాలన చేస్తున్నారు...మంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సి యం పవన్ కళ్యాణ్ ఫోటో పెట్టలేదు అన్నారు. నియోజక వర్గంలో ఆక్రమిత భూ కబ్జాలపై త్వరలో ఆర్డీవో స్థాయి అధికారి తో విచారణ చేపిస్తాము అధికారులు పద్ధతి మార్చుకోక పోతే కార్యాలయాలు ముట్టడి చేస్తాం.అన్నారు ఈ కార్యక్రమం లో రిటైర్డ్ టీచర్ ఆదిశేషారెడ్డి, రాము యాదవ్, ధనుంజయ నాయుడు,చినేపల్లి హరీష్ రాయల్, ఎల్లం రాజు పల్లి శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు సాతపల్లి వెంకటేష్, మిట్ట మీద పల్లె ఎంపిటిసి సురేష్, చందా సుబ్రహ్మణ్యం, పుట్టా యుగంధర్, కొమ్మి వారి పల్లి రామచంద్ర,ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లె ప్రతాప్ రెడ్డి , జలగం బాలకృష్ణ, తులసి దిలీప్ ఇంకా తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైల్వే అధికారులతో కేంద్రమంత్రి పెమ్మసాని సమీక్ష



గుంటూరు సూర్య వాస్తవం : కేంద్ర సహాయమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తొలిసారిగా గుంటూరు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన గుంటూరులో రైల్వే అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో రైల్వే ప్రాజెక్టుల పురోగతి, ఫ్లైఓవర్ నిర్మాణాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పెమ్మసాని స్పందిస్తూ... గత ఐదేళ్లలో ఇక్కడి రైల్వే ప్రాజెక్టులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు. రైల్వే ప్రాజెక్టులతో ఓట్లు రావన్న ఉద్దేశంతో జగన్ వాటిని పట్టించుకోలేదని విమర్శించారు. గుంటూరు జిల్లాలో రైల్వే బ్రిడ్జిల పరిస్థితిపై అధికారులతో చర్చించినట్టు తెలిపారు. గుంటూరు శంకర్ విలాస్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణంపై అధికారులతో మాట్లాడినట్టు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని వెల్లడించారు.నేటి సమీక్ష సమావేశంలో జిల్లాలోని 15 రకాల బ్రిడ్జిల విషయం ప్రస్తావనకు వచ్చినట్టు వివరించారు. ఒక్క గుంటూరు జిల్లా పరిధిలోనే రూ.2 వేల కోట్ల రైల్వే పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పనులు ఎప్పటి లోగా పూర్తి చేయాలో అధికారులకు నిర్దేశించినట్టు చెప్పారు.

# భావితరాలకు ఆదర్శప్రాయుడు పవన్ కళ్యాణ్

## - అనంతపురం జనసేన నాయకులు జయకృష్ణ రాయల్



అనంతపురం క్రైమ్ (సూర్యా వాస్తవం): ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి తొలిసారి ఏపీ అసెంబ్లీలో అడుగు పెట్టినందుకు హర్షం వ్యక్తం చేశారు అనంతపురం జనసేన నాయకులు జయ కృష్ణ రాయల్. ఈ సందర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వేతనం తాను ఎమ్మెల్యే జీతం సంపూర్ణంగా తీసుకుంటానని అలా తీసుకోవడం ద్వారా .....మా ట్యాక్స్ పేయిడ్ మనీతోని. నువ్వెందుకు పనిచేయట్లేదు అని ప్రజలకు హక్కు ఉండటం కోసం నేను డబ్బు తీసుకుంటాను... అని చెప్పడం భావితరాలకు ఆదర్శమని అన్నారు. ఏపీ ఎన్నికల్లో జనసేన పోటీ చేసిన 21 స్థానాలకు గాను అన్ని స్థానాల్లో పార్టీ అభ్యర్థులు గెలుపొందారనీ ప్రజల్లో పవన్ కళ్యాణ్ పై నమ్మకం పెరిగిందన్నారు.శనివారం అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం పవన్ కళ్యాణ్ మంగళగిరిలో జనసేన పార్టీ ఆఫీస్ ప్రధాన కార్యాలయం బయట "ప్రజా దర్బార్" నిర్వహించిన తీరు పలువురికి ఆదర్శం అని కొనియాడారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి తమ బాధలు చెప్పుకోవడం దీంతో పవన్ కళ్యాణ్ ఆఫీస్ ముందే కుర్చీలు వేసుకుని బాధితులతో మాట్లాడి అర్జీలు తీసుకున్నా తీరు ప్రజలపై ఆయనకున్న ప్రేమ, సేవ చేయాలనే ఆయన తత్వానికి నిదర్శనం అని అభివర్ణించారు.ప్రజా సమస్యలను ఓపికగా విని సమస్యల పరిష్కారానికి భరోసా ఇవ్వటం ....కొన్ని అర్జీలకు సంబంధించి అప్పటికప్పుడు పరిష్కారాలు చూపడం చూస్తే ఆయనకు పదవి పట్ల ఉన్న చిత్తశుద్ధిని ఏందో అర్థమవుతుందని తెలిపారు

# బిసి సంక్షేమ శాఖ మంత్రిని కలిసిన కుప్పం టిడిపి నేతలు



శాంతి పురం జూన్ 23 సూర్య వాస్తవం :బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితను కుప్పం టిడిపి నేతలు ఆదివారం బెంగళూరు విమానాశ్రయంలో కలిశారు.బిసి సంక్షేమ, చేనేత, వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖామంత్రి గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమెను కుప్పం బిసి నేతలు కలిసి శుభాభినందనలు తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో శాంతిపురం ఐటిడిపి సభ్యుడు మంజునాథ్, సోమశేఖర్, బీరేష్, తదితరులు ఉన్నారు.

# జగన్ ఇంటి వద్ద భారీ భద్రత



కడప బ్యూరో సూర్య వాస్తవం : వైఎస్సార్ జిల్లా పులివెందులలో మాజీ సీఎం జగన్ రెండో రోజు పర్యటన ఆదివారం కొనసాగుతోంది. శనివారం జగన్ ను కలిసేందుకు భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో కట్టడి చేయడంలో పోలీసులు విఫలమయ్యారు. ప్రజలు భారీగా తరలిరావడంతో తోపులాట చోటుచేసుకుని ఒక వ్యక్తి గాయపడ్డాడు. విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఇవాళ పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. వైసీపీ ముఖ్య నేతలను మాత్రమే జగన్ ను కలిసేందుకు పోలీసులు అనుమతిస్తున్నారు.

# ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు స్మగ్లర్లు అరెస్ట్

## 4 ఎర్రచందనం దుంగలు, కారు, మోటారు సైకిల్ స్వాధీనం

రాజంపేట డివిజన్, ప్రతినిధి సూర్య వాస్తవం : అన్నమయ్య జిల్లా సానిపాయ పరిధిలో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు స్మగ్లర్లు ను అరెస్టు చేసి, వారి నుంచి నాలుగు ఎర్రచందనం దుంగలతో పాటు కారు, మోటారు సైకిల్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి. శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీఎస్పీ చెంచుబాబు ఆధ్వర్యంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ ఎస్ ఐ సురేష్ బాబు టీమ్ శనివారం రాత్రి నుంచి అన్నమయ్య జిల్లా సానిపాయ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. ముదుంపాడు అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు కారులో ఎర్రచందనం దుంగలను లోడ్ చేస్తూ కనిపించారు. దీంతో వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే వారిలో ముగ్గురిని పట్టుకో గలిగారు. వారిని తమిళనాడు తిరుపత్తూరు జిల్లా కు చెందిన విజయకుమార్ (37), మోహనవేల్ (25), శక్తివేల్ (27)లుగా గుర్తించారు. వారిని అరెస్టు చేసి, ఆదివారం తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నారు. టాస్క్ ఫోర్స్ సీఐ శ్రీనివాసులు దర్యాప్తు చేస్తున్నారు.

# లివర్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తిని ఆదుకున్న ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్



చిట్వేల్, సూర్య వాస్తవం : చిట్వేలు మండలం కేఎస్ అగ్రహారం హరిజనవాడ కు చెందిన మూడపోతుల నరసింహులు కు గత కొంతకాలంగా లివర్ వ్యాధి తో బాధపడుతున్నాడని విషయం తెలుసుకున్న రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద్ రెడ్డి తనయులు ముక్కా విశాల్ రెడ్డి మరియు ముక్కా సాయి వికాస్ రెడ్డి, ఆ కుటుంబానికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పెన్సిల్ రెడ్డి మురళి, రాజుగుంట సర్పంచ్ గుత్తి నరసింహ,గదంశెట్టి వెంకటేష్, చేతిపట్టు పొన్నారెడ్డి,చెత్తిపట్టు పవన్, తదితరులు పాల్గొన్నారు .

# సినిమా

## అలనాటి అందాల హీరోయిన్.. ఇప్పుడు సినిమాల్లో అలా..



80వ దశకంలో దక్షిణాది చిత్రపరిశ్రమలో అగ్రకథానాయికగా ఓ వెలుగు వెలిగింది రాధ. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం అన్ని భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. తెలుగులో ఎక్కువగా మెగాస్టార్ చిరంజీవి సరసన నటించింది. అలాగే సూపర్ స్టార్ రజినీకాంత్, మమ్ముట్టి చిత్రాల్లోనూ మెరిసింది రాధ. 1981లో డైరెక్టర్ భారతీరాజా దర్శకత్వం ఒయివతిల్లై సినిమాతో తమిళ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత రజినీకాంత్, కమల్ హాసన్ వంటి స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ అందుకుంది. తమిళంలో టాప్ హీరోయిన్‌గా కొనసాగుతున్న సమయంలోనే తెలుగులోకి అడుగుపెట్టింది. గోపాలకృష్ణుడు, అత్తకు తగ్గ అల్లుళ్లు, రాక్షసుడు, నాగు, ఆయుధం, అడవి దొంగ సినిమాల్లో నటించింది. కెరీర్ మంచి ఫాంలో ఉన్న సమయంలోనే సమీప బంధువు మణి అనే వ్యాపారవేత్తను వివాహం చేసుకుంది. పెళ్లి తర్వాత భర్తతో కలిసి ముంబైలో సెటిల్ అయ్యింది రాధ. పెళ్లి తర్వాత సినిమాలకు దూరమైన రాధ బిజినెస్ రంగంలోకి రాణించింది. రాధ సినిమాలకు దూరమైన ఆమె పెద్ద కూతురు కార్తీకను సినిమాలోకి తీసుకువచ్చింది. అక్కినేని నాగచైతన్య నటించిన జోష్ సినిమాతో తెరంగేట్రం చేసింది. అయితే రాధ టాప్ హీరోయిన్ గా స్టార్ డమ్ అందుకున్న ఆమె కూతుర్లు మాత్రం అంతగా రాణించలేకపోయారు. తెలుగులో ఆడపాదడపా సినిమాల్లో నటించిన కార్తీక ఇప్పుడు సినిమాలకు దూరంగా ఉంటుంది. అలాగే చిన్న కూతురు కడలి సినిమా ద్వారా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఇన్నాళ్లు ఇండస్ట్రీకి దూరంగా ఉన్న రాధ.. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. ప్రతమిళం , తెలుగు , మలయాళం , కన్నడ భాషల్లో 100కు పైగా సినిమాల్లో నటించిన రాధ ప్రస్తుతం టీవీ రియాల్టీ షోలకు న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తున్నారు. ఇటీవలే రాధ పెద్ద కూతురు కార్తీక వివాహం ఇటీవలే అంగరంగ వైభవంగా జరిగింది.

## అందం ఈ వయ్యారి ప్రేయసిగా వలచిందేమో..



పూజిత పొన్నాడ ప్రధానంగా తెలుగు సినిమాలో పనిచేసే భారతీయ నటి. ఆమె ప్రధానంగా రంగస్థలం (2018) మరియు కల్కి (2019) చిత్రాలలో తన పాత్రలకు ప్రసిద్ధి చెందింది. తాజాగా సోషల్ మీడియా వేదికగా ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. 05 అక్టోబర్ 1989న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డెస్టినీ సిటీ విశాఖపట్నంలో జన్మించింది వయ్యారి భామ పూజిత పొన్నాడ. తమిళనాడులోని చెన్నైలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుండి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పట్టా పొందింది. పూజిత పొన్నాడ షార్ట్ ఫిల్మ్‌లతో నటన ప్రారంభించే ముందు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసింది. 2016లో నాగార్జున, కార్తీ మల్టీస్టారర్ చిత్రం ఊపిరిలో గేలరీ మేనేజర్ గా సినీరంగ ప్రవేశం చేసింది ఈ బ్యూటీ. 2018లో రామ్ చరణ్, సమంత జంటగా నటించిన రంగస్థలం చిత్రంలో పద్మ అనే పాత్రలో ఆకట్టుకుంది అందాల తార పూజిత. తర్వాత రాజు గాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, 7, కల్కి, రన్, మిస్ ఇండియా, మనీషే,కథ కంచికి మనం ఇంటికి వంటి చిత్రాల్లో నటించింది. 2022లో తెలుగు క్రైమ్ థ్రిల్లర్ ఓదెల రైల్వే స్టేషన్ చిత్రంలో కీలక పాత్రలో మెప్పించింది ఈ వయ్యారి భామ. 2023లో రావణాసుర, జోరుగా హుషారుగా చిత్రాల్లో కనిపించింది. ప్రస్తుతం హరి హర వీర మల్లు సినిమాలో నటిస్తుంది.

## ఆ హీరోలతో రొమాన్స్ చేయడం కంఫర్ట్‌గా ఉండదు..



సినిమా ఓ రంగుల ప్రపంచం. నటీనటులుగా తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని ఎన్నో కలలతో ఇండస్ట్రీలోకి అడుగుపెడతారు. ఎన్నో కష్టాలను, అడ్డంకులను అధిగమించి స్టార్ డమ్ సంపాదించుకుంటారు. అయితే ఒకటి రెండు చిత్రాల్లో నటించి అనుకోకుం డా సినిమాలకు గుడ్ బై చెప్పేస్తుంటారు కొంతమంది హీరోయిన్స్. అందులో ఇషా కొప్పికర్ ఒకరు. కెరీర్ మొదట్లో వరుస ఆఫర్స్ అందుకున్న ఈ భామా.. ఆ తర్వాత ఉన్నట్లుండి సినిమాలకు దూరమయ్యింది. చాలా కాలం సైలెంట్ అయిన ఇషా.. ఇటీవల సిద్ధార్థ్ కన్నన్ కు ఇంటర్వ్యూ ఇచ్చింది. ఇందులో కెరీర్‌లో తాను ఎదుర్కొన్న పరిస్థితులు.. సినిమాల గురించి ఆసక్తి విషయాలను చెప్పుకొచ్చింది. అలాగే ఇండస్ట్రీలో కాస్టింగ్ కౌచ్ గురించి షాకింగ్ కామెంట్స్ చేసిన సంగతి తెలిసిందే. ఓ స్టార్ హీరో తనను డ్రైవర్ లేకుండా ఒంటరిగా రమన్నాడని తెలిపింది. అలాగే చాలా మంది నటీమణులతో అసభ్యకంగా ప్రవర్తిస్తారంటూ సంచలన విషయాలు బయటపెట్టింది. అంతేకాకుండా సీనియర్ హీరోలతో రొమాన్స్ చేయడం అసౌకర్యంగా ఉంటుందని.. అసలు కంఫర్ట్ గా ఉండదని చెప్పుకొచ్చింది. “మీకంటే 30 లేదా 40 ఏళ్లు పెద్దవారితో పనిచేస్తున్నప్పుడు చాలా అసౌకర్యంగా అనిపిస్తుంది. వయసు పైబడిన స్టార్ హీరోలతో వర్క్ చేస్తున్నప్పుడు.. వారితో రొమాన్స్ సీన్స్ చేస్తున్నప్పుడు అసలు నచ్చదు. కంఫర్ట్ గా అనిపించదు. వారికి కౌగిలించుకున్నప్పుడు తండ్రిని హత్తుకున్నట్లుగా అనిపిస్తుంది.. భాగస్వామిని కాదు. నేను సినీ పరిశ్రమలోకి కొత్తగా వచ్చినప్పుడు నాకు అలాగే అనిపించింది. నేను కొత్త కదా అనుకున్నాను. యాక్టింగ్ సమయంలో కేవలం నటనపై మాత్రమే దృష్టి పెడతాము.. అప్పుడు వారు మనకంటే పెద్దవారనే విషయాన్ని మార్చిపోతాము. కొంతమంది హీరోలు తమ వయసును కనిపించకుండా ఫిట్నెస్ మెయింటైన్ చేస్తారు. కానీ కొందరి ప్రవర్తన, సీనియర్ అనే యాటిట్యూడ్ కారణంగా వారి వయసు స్పష్టంగా తెలిసిపోతుంది. 35 ఏళ్లు దాటిన తర్వాత ప్రతి హీరోయిన్ అమ్మగా, వదినగా కనిపిస్తుంది. కానీ హీరో మాత్రం ఇంకా తనకంటే చిన్నవారైన 25 ఏళ్ల నటితో నటిస్తున్నాడు. వాళ్లు ఎలా కనిపిస్తున్నారనేది అర్థం చేసుకోవాలి. ఇది రాబోయే కాలంలో మారుతుందని ఆశిస్తున్నాను. ఎందుకంటే ప్రేక్షకులు మురు?లు కాదు. వారి ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా సూటిగా చెబుతారు” అంటూ చెప్పుకొచ్చింది ఇషా కొప్పికర్. ఇషా కొప్పికర్ తెలుగులో అక్కినేని నాగార్జున నటించిన చంద్రలేఖ సినిమాలో నటించింది. అలాగే ప్రేమతో రా, కేశవ వంటి చిత్రాల్లో నటించింది. తెలుగు, తమిళం, హిందీ, మరాఠీ భాషలోల అనేక చిత్రాల్లో నటించింది. పెళ్లి తర్వాత సినమాలకు పూర్తిగా దూరమైంది ఇషా కొప్పికర్.

# ఆరోగ్యం

## అన్నం, చపాతీ కంటే ఈ ఫుడ్ మహిళలకు ఓ వరం..




తెల్లటి ముత్యాల మాదిరిగా మెరిస్తూ కనిపించే సగ్గుబియ్యంలో అనేక ఆరోగ్య పోషకాలున్నాయి. అయితే వీటికి సొంత రుచి లేకపోవడంతో వివిధ రకరకాల ఆహార పదార్థాలతో కలిపి తింటారు. అంటే.. పండ్లు, మసాలాలు, కిచిడి ఇలా తయారు చేసుకుని ఆహారంగా తీసుకుంటారు. ముఖ్యంగా ఉపవాసం విరమించిన తర్వాత సగ్గు బియ్యంతో చేసిన ఆహారాన్ని తినడానికి ఆసక్తిని చూపిస్తారు. అయితే అప్పుడప్పుడు తినే సగ్గుబియ్యం తో చేసిన ఆహారాన్ని రోజూ గంజి రూపంలో తీసుకోవడం బెస్ట్ అని అంటున్నారు. సగ్గుబియ్యంలో ప్రొటీన్, క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ముఖ్యంగా బరువు తగ్గాలనుకుంటే సగ్గుబియ్యం సూపర్ ఫుడ్‌గా పనిచేస్తుంది. మరీ ముఖ్యంగా మహిళల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఒక కప్పు సగ్గుబియ్యంలో 544 కేలరీలు, 135 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఈ ఆహారాలలో ప్రోటీన్, ఫైబర్, ఐరన్, కాల్షియం , మెగ్నీషియం వంటి పోషకాలు కూడా ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో పోషకాహార లోపం ఉండదు. అదనంగా శరీరంలో పని చేసేందుకు తక్షణ శక్తిని, సామర్థ్యాన్ని అందిస్తుంది. ఈ ఆహారం బరువును తగ్గిస్తుంది. వీటిలో ఫైబర్ ఉంటుంది. ఫైబర్, ప్రొటీన్లు కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచి ఆకలిని తగ్గిస్తాయి. ఫైబర్ జీవక్రియను పెంచడానికి కూడా సహాయపడుతుంది. కనుక సగ్గుబియ్యం తీసుకోవడం ద్వారా సులభంగా బరువు తగ్గుతారు. మధ్యాహ్నం చపాతీలు లేదా అన్నం తినడం మానేసి సగ్గుబియ్యం కిచిడీని తినవచ్చు. వీటిల్లో కార్బోహైడ్రేట్లు ఉన్నాయి కనుక వీటిని తీసుకోవడం వల్ల పని చేసే సామర్థ్యం కూడా వస్తుంది. అలసట, బలహీనతతో ఉన్న సమయంలో ఇబ్బంది పడకుండా సగ్గుబియ్యం తో చేసిన ఆహారాన్ని తీసుకోవాలి అని సూచిస్తున్నారు. ఈ రోజుల్లో చాలా మంది గ్లూటెన్ ఫ్రీ ఫుడ్ కోసం చూస్తున్నారు. గ్లూటెన్ రహిత ఆహారం తీసుకోవడం వల్ల బరువు తగ్గవచ్చు. అంతేకాకుండా మధుమేహం, కొలెస్ట్రాల్, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని కూడా నివారించవచ్చు. ఈ సందర్భంలో సగ్గుబియ్యాన్ని ఎంచుకోవచ్చు. వీటిని తినడం వల్ల శరీరంలో గ్లూటెన్ చేరే అవకాశం ఉండదు. గర్భిణీ స్త్రీలకు చాలా ఉపయోగకరమైన ఆహారం సగ్గుబియ్యం. ఈ ఆహారాలలో ఫోలేట్ ఉంటుంది. ఈ పోషకం గర్భధారణ సమయంలో రక్తహీనత ప్రమాదాన్ని తగ్గిస్తుంది, పిండం పెరుగుదల, ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. డెలివరీ తర్వాత కూడా మీరు వీటిని తీసుకోవచ్చు. ఇది తల్లి పాలను కూడా పెంచుతుంది. అంతే కాదు ఇవి ఋతుస్రావం సమయంలో వివిధ శారీరక సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. రక్తహీనత ప్రమాదాన్ని తగ్గించడానికి మహిళలకు ప్రత్యేకంగా ఉపయోగకరమైన సగ్గుబియ్యాన్ని సరైన శరీర బరువును మెయింటైన్ చేయాలన్నా, రక్తహీనత తగ్గాలన్నా తినే ఆహారంలో చేర్చుకోవచ్చు.

## తిన్నది అరగడంలేదా? ఈ ప్రత్యేక షర్బత్ ఓ గ్లాసుడు లాగించారంటే..



వర్షాకాలం ప్రారంభమైనా చాలా చోట్ల ఇంకా మండే ఎండలు తగ్గడం లేదు. విపరీతమైన వేడిలో తిన్న ఆహారం కూడా సరిగా జీర్ణం కాదు. దీనికి తోడు డీహైడ్రేషన్ సమస్య కూడా వెంటాడుతుంది. అందుకే భోజనం చేసిన తర్వాత ఈ షర్బత్ తీసుకుంటే జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుంది. శరీరం కూడా తాజాగా ఉంటుంది. కీర దోస జీర్ణక్రియకు ఎంతో మేలు చేస్తుందని అందరికీ తెలుసు. అందుకే చాలా మంది కీర దోస భోజనంతో పాటు తీసుకుంటారు. లేదంటే భోజనం తర్వాత అయినా సలాడ్‌గా తింటారు. ఈ కీర దోసతో బాడీ కూలింగ్ షర్బత్‌ను తయారు చేసుకుంటే జీర్ణసమస్యలు ఇట్టే మాయం అవుతాయి. కీర దోస షెర్బత్ చేయడానికి.. తరిగిన కీర దోస ముక్కలు, నిమ్మకాయ, నీరు, రుచికి చక్కెర, కొద్దిగా అల్లం, కాస్తింత ఉప్పు తీసుకోవాలి. కీర దోస పరిమాణం కొంచెం ఎక్కువగా ఉంటే మంచిది. ఉదాహరణకు 250 మిల్లీలీటర్ల నీటికి కనీసం 2 మీడియం సైజు కీర దోస తీసుకోవాలి.



ముందుగా కీర దోస బాగా కడిగి, తొక్క తీసి చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. కీర దోస పొట్టు లేకుండా చూసుకోవాలి. నిమ్మకాయ తొక్కను కూడా తీసెయ్యాలి. ఇప్పుడు నీళ్ళు, కీర దోస, నిమ్మకాయలను కలిపి బ్లెండర్‌లో వేసి బాగా కలపాలి. ఇందులో అల్లం, కాస్తింత ఉప్పు, చక్కెరను కూడా వేసుకోవాలి. కలిపిన మిశ్రమాన్ని వడకట్టి ఫ్రిజ్‌లో ఉంచాలి. కాస్త చల్లగా మారిన తర్వాత గ్లాసులో పోసి ఐస్ క్యూబ్స్‌తో గార్నిష్ చేసి సర్వ్ చేసుకుంటే రెడీ అయిపోయినట్లే. ఇది రుచిగా ఉండటంతోపాటు జీర్ణక్రియకు కూడా మేలు చేస్తుంది. పైగా శరీరంలో నీటి సమతుల్యతను కూడా నిర్వహిస్తుంది.

# క్రీడలు

## బౌండరీలు బాదుతున్నా.. ఆ సూత్రానికే కట్టుబడి ఉంటా: కుల్‌దీప్




టీ20 ప్రపంచకప్‌లో టోర్నీ ముందుకు సాగేకొద్దీ కరీబియన్ పిచ్‌లు స్పిన్నర్లకు సహకరిస్తాయని భారత జట్టు అంచనా వేసింది. అందుకు అనుగుణంగా వ్యూహాలు మార్చింది. పేసర్ సిరాజ్‌ను తప్పించి అక్షర్, జడేజాలకు తోడు మూడో స్పిన్నర్‌గా కుల్‌దీప్‌ను తుది జట్టులోకి తీసుకుంది. ఈ ప్రయోగం ఫలితాన్నిస్తోంది. కుల్‌దీప్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాడు. ఇప్పటి వరకు జరిగిన రెండు సూపర్-8 మ్యాచ్‌లలో అంచనాలకు అనుగుణంగా రాణించాడు. దీనిపై స్పందిస్తూ.. దూకుడుగా ఆడడమే తన విజయానికి కారణమని తాజాగా కుల్‌దీప్ వెల్లడించాడు. గత 12 నెలలుగా అన్ని ఫార్మాట్లలో స్పిన్నర్‌గా కుల్‌దీప్ రాణించాడు. అయినా, అమెరికా పిచ్‌లు పేసర్లకు సహకరిస్తాయన్న అంచనాల మధ్య అతణ్ని గ్రూప్ దశలో ఒక్క మ్యాచూ ఆడించలేదు. కరీబియన్‌లోని స్పిన్ పిచ్‌లకు అనుగుణంగా అతణ్ని జట్టులోకి తీసుకున్నారు. ఇప్పటి వరకు ఆడిన రెండు మ్యాచ్‌లలో ఐదు వికెట్లు తీశాడు. శనివారం బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతడు అనుసరిస్తున్న వైఖరే విజయానికి కారణం. బ్యాటర్లు బౌండరీలు బాదుతున్నా లెంగ్త్ విషయంలో మాత్రం అతడు రాజీపడకుండా బౌలింగ్ చేస్తున్నాడు. బంగ్లాదేశ్‌పై ఇదే వ్యూహాన్ని అనుసరించాడు. గూగ్లీతో ఓపెనర్ తంజిద్‌ను ఔట్ చేసిన అతడు తర్వాత స్ట్రెయిటర్ బాల్‌తో తౌహిద్‌ను వెనక్కి పంపాడు. హసన్ కూడా అతనికే చిక్కడంతో బంగ్లా ఓటమి ఖరారైంది. తన ఆటతీరు, వ్యూహాలపై మాట్లాడుతూ.. “ప్రపంచంలో ఏ స్పిన్నర్ అయినా సరే.. లెంగ్త్ చాలా ముఖ్యం. ప్రత్యేకంగా ఈ ఫార్మాట్‌లో అసలు బ్యాటర్ ఏం చేయాలనుకుంటున్నాడో అర్థం చేసుకోవాలి. అతడు దూకుడుగా ఆడుతుంటే.. స్పిన్ బౌలర్ మరింత దూకుడుగా ఉండాలి. అదే ఐపీఎల్‌లోగానీ, టీ20 ప్రపంచకప్‌లోగానీ నాకు పనికొస్తోంది” అని బంగ్లాతో మ్యాచ్ అనంతరం కుల్‌దీప్ వివరించాడు. సోమవారం ఆస్ట్రేలియాతో జరగనున్న మ్యాచ్ అతనికి కీలకంగా మారనుంది. బ్యాటర్లు బౌండరీలు బాదుతున్నప్పుడు మీ వ్యూహం ఎలా ఉంటుందన్న ప్రశ్నకు కుల్‌దీప్ బదులిచ్చాడు. “ప్రత్యర్థి జట్టుకు ఓవర్‌కు 10 లేదా 12 పరుగులు కావాల్సినప్పుడు బ్యాటర్లు దూకుడుగా ఆడుతుంటారు. అలాంటప్పుడు లెంగ్త్‌కు కట్టుబడి ఉండడమే నా ప్లాన్. వాళ్లు అటాక్ చేస్తున్నప్పుడు.. సరైన లెంగ్త్‌లో బంతులను సంధిస్తే చాలు. వారు ఔటవ్వడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. నా ఆలోచనంతా దానిపైనే ఉంటుంది. ఔట్ చేయాలనే లక్ష్యంపై కాకుండా కేవలం లెంగ్త్‌పైనే దృష్టి సారిస్తా” అని కుల్‌దీప్ వివరించాడు.

## బజరంగ్ పునియాపై మరోసారి వేటు.. ఒలింపిక్స్‌లో పాల్గొనడంపై సందేహాలు



రెజ్లింగ్‌లో ఒలింపిక్ పతక విజేత బజరంగ్ పునియాపై మరోసారి సస్పెన్షన్ వేటు పడింది. డోపింగ్ పరీక్షకు శాంపిల్ ఇవ్వని కారణంగా ఆయన్ను ‘నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ’ తాజాగా సస్పెండ్ చేసింది. నెల క్రితమే ఆయనపై తొలిసారి వేటువేయగా.. ముందస్తు నోటీసులు జారీ చేయని కారణంగా దాన్ని క్రమశిక్షణ సంఘం ఎత్తివేసింది. అనంతరం నోటీసులు ఇచ్చిన నాడా తాజాగా చర్యలకు ఉపక్రమించింది. దీంతో త్వరలో జరగబోయే ఒలింపిక్స్ పోటీల్లో ఆయన పాల్గొనడంపై నీలినీడలు కమ్ముకొన్నాయి. అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు దేశీయంగా నాడా డోపింగ్ పరీక్షలు నిర్వహిస్తుంది. ఇందుకోసం మార్చి 10న బజరంగ్ పునియా నుంచి మూత్ర నమూనాలను కోరింది. కానీ, ఆయన మాత్రం ఆ శాంపిల్‌ను అందించలేదని తెలిపింది. దీంతో నిబంధనలను ఉల్లంఘించినట్లుగా పేర్కొంటూ సస్పెన్షన్ వేటు వేసింది. జులై 11లోగా స్పందించాలని ఆదేశించింది. నాడా కాలంచెల్లిన డోపింగ్ పరీక్ష కిట్లను ఉపయోగిస్తోందని పునియా గతంలో ఆరోపించారు. దీనిపై ఇప్పటి వరకు సమాధానం ఇవ్వలేదన్నారు. వివరణ రానందునే తాను నమూనాలు ఇవ్వలేదని తెలిపారు. మరోవైపు నమూనాలు ఇవ్వని పక్షంలో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించినప్పటికీ.. పునియా అలాగే వెళ్లిపోయారని నాడా అధికారులు ఆరోపించారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపించిన ప్రముఖ రెజ్లర్లు.. ఆయనకు వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో గతంలో ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. బజరంగ్ పునియాతో పాటు రెజ్లర్లు సాక్షి మాలిక్, వినేశ్ ఫొగట్‌లు చేసిన పోరాటం ఫలితంగా బ్రిజ్ భూషణ్‌పై కేసు కూడా నమోదైంది. ప్రస్తుతం అది విచారణ దశలో ఉంది.

## టీమ్ఇండియాతో జాగ్రత్త.. సహచరులను హెచ్చరించిన ఆసీస్ కెప్టెన్



టీ20 ప్రపంచ కప్ సూపర్-8 పోరులో ఆస్ట్రేలియాకు అనూహ్య ఓటమి ఎదురైంది. అఫ్గానిస్థాన్ సంచలన ప్రదర్శనతో విజయం సాధించింది. దీంతో సెమీస్ రేసు ఆసక్తికరంగా మారిపోయింది. తన చివరి మ్యాచ్‌లో భారత్‌ను ఆసీస్ ఢీకొట్టనుంది. సోమవారం రాత్రి 8 గంటలకు (భారత కాలమానం ప్రకారం) మ్యాచ్ జరగనుంది. ఇందులో నెగ్గి.. తన ఆఖరి మ్యాచ్‌లో అఫ్గాన్ ఓడితేనే ఆసీస్ సెమీస్‌కు వస్తుంది. లేకపోతే నెట్‌రన్‌రేట్ కీలకంగా మారనుంది. ఈ క్రమంలో తన జట్టు సహచరులకు కెప్టెన్ మిచెల్ మార్ష్ హెచ్చరికలు జారీ చేశాడు. భారత్ వరుసగా రెండు మ్యాచుల్లోనూ గెలిచి సెమీస్ రేసులో చాలా ముందుంది.







IRS PUBLICATIONS, 13-2-819-2, RAMBO RESIDENCE, RTC BUS STAND ROAD, SRINIVAS NAGAR, ANANTAPUR ANANTAPUR, ANDHRA PRADESH, 515001 GSTIN: 37AAJFI5233N1ZY TEL:7672042522 - EDITOR : M. IRSHAD BAIG - CELL - 918500425222.